www.quicktodaynews.com

# క్విక్ టుడే

QUICK TODAY DAILY
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.
తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే

PUBLISHED FROM : TELANGANA ANDHRAPRADESH | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 137 | సోమవారం, ఫిబ్రవరి 05 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## ఈ నెల 8 నుంచి
# అసెంబ్లీ సమావేశాలు

### కేబినెట్ భేటీలో మరో రెండు గ్యారెంటీలకు ఆమోదం..!

**హైదరాబాద్క్విక్ టుడే :** సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ ఆదివారం సమావేశమైంది. ఈ సందర్భంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలతో పాటు పలు పథకాలపై సుదీర్ఘంగా చర్చించి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 8 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే, ఈ సారి అసెంబ్లీలో ప్రభుత్వం ఓట్ ఆన్ బడ్జెట్‌ను తీసుకురావాలని నిర్ణయం తీసుకున్నది. మరో రెండు గ్యారంటీలకు సైతం ఈ సందర్భంగా ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 200 యూనిట్ల ఉచిత కరెంటుకు ఆమోదం తెలిపింది.
రూ.500 గ్యాస్ సిలిండర్ పథకానికి సైతం గ్రీన్ సిగ్నల్ సిగ్నల్ ఇవ్వగా.. వాహనాలకు సంబంధించి రిజిస్ట్రేషన్‌లో టీఎస్‌ను టీజీగా మార్చేందుకు, రాష్ట్ర అధికార గీతంగా 'జయ జయహే తెలంగాణ' గీతానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే తెలంగాణ తల్లి విగ్రహంతోపాటు రాష్ట్ర చిహ్నంలో పలు మార్పులు చేయాలని సైతం నిర్ణయించారు. కులగణనతో పాటు అలాగే గ్రూప్-1లో 160 పోస్టులు కలుపుతూ గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ మరోసారి జారీ చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.
అలాగే, కొడంగల్ ప్రాంత అభివృద్ధి సంస్థ, తెలంగాణ హైకోర్టుకు వంద ఎకరాలు, 65 ఐటీఐ కళాశాలలను అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాలుగా అప్‌డేట్ చేయాలని నిర్ణయించింది. సత్ప్రవర్తన కలిగిన ఖైదీలకు క్షమాభిక్ష కల్పించి విడుదల చేసేందుకు అంగీకారం తెలిపింది. అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ కేబినెట్ నిర్ణయాలను వివరించారు.
మరో రెండు గ్యారంటీల అమలుపై అసెంబ్లీలో ప్రకటన చేస్తారన్నారు.



ఆరు గ్యారంటీలపై ఎవరికీ సందేహాలు అవసరం లేదన్నారు. ఉద్యోగాల భర్తీపై త్వరలోనే ప్రకటన ఇస్తామన్నారు. మంత్రివర్గ సమావేశం సుదీర్ఘంగా జరిగిందని, ఈ నెల 8 నుంచి అసెంబ్లీ సమావేశాలు జరపాలని తీర్మానం చేశామన్నారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి మంత్రివర్గంలో ఆమోదించామన్నారు.

## ప్రాజెక్టులపై చర్చ పెట్టు, అసెంబ్లీలో నీకు
# దిమ్మతిరిగే సమాధానం చెప్తాం
### రేవంత్‌కు హరీశ్‌రావు సవాల్

**హైదరాబాద్క్విక్ టుడే :** సీఎం రేవంత్‌రెడ్డి దగ్గర విషయం లేదని.. అందుకే విషయం చిమ్ము తున్నాడని.. ఆయన అతి తెలివిని బంద్ చేయాలంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు హితవు పలికారు. ఎల్‌బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో సిద్దిపేట ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ మాట మీద నిలబడేవాడైతే ఇచ్చిన హామీలు అమలు చేసి ఓటు అడగాలన్నారు. పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కేంద్రం ఎంత ఒత్తిడి చేసినా మన ప్రాజెక్టులను కృష్ణా బోర్డుకు అప్పగించ లేదని స్పష్టం చేశారు. కృష్ణా నీటిలో 50శాతం వాటా ఇవ్వాలని, శ్రీశైలాన్ని హైడల్ ప్రాజెక్టుగా గుర్తించాలని, తాగునీటిలో 20శాతం మాత్రమే లెక్కలోకి తీసుకోవాలని షరతు పెట్టామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు నెలలు కాకముందే ప్రాజెక్టులను అప్పగించి సంతకం పెట్టిందని.. రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టిందన్నారు. రేవంత్ దగ్గర విషయం లేదు కనుకే విషం చిమ్ముతున్నాడన్నారని ఆరోపించారు. రాష్ట్ర విభజన సమయంలో ప్రాజెక్టులను కేంద్రానికి అప్పజెప్పాలని బిల్లు పెట్టి పాస్ చేసింది కాంగ్రెస్ కాదా? అని ప్రశ్నించారు. బిల్లును తయారు చేసింది మీ జైపాల్ రెడ్డి, జైరాం రమేశ్ కాదా? అని నిలదీశారు. రేవంత్‌కు ఆలోచన లేక, అర్థం కాక ఆగమాగమై చిల్లర మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రానికి నీటి సమస్యలను తీసుకొస్తున్నాడని.. హైదరాబాద్‌కు మంచినీటి సమస్య వస్తుందని హెచ్చరించారు. ప్రాజెక్టులకు బోర్డుకు అప్పగిస్తే ఖమ్మం, నల్లగొండ,



మహబూబ్‌నగర్‌కు సాగునీరు, తాగునీటికి సమస్య వస్తుందన్నారు. పోతిరెడ్డిపాడుపై మాట్లాడే అర్హత రేవంత్‌కు లేదన్నారు. ఆనాడు టీడీపీలో ఉన్న రేవంత్ పోతిరెడ్డిపాడుపై స్పందించలేదని.. పెదవులు మూతపడ్డాయి అంటూ విమర్శించారు. రేవంత్ నీ వీపు చూసుకుని మాట్లాడాలన్నారు. పోతిరెడ్డిపాడుకు వ్యతిరేకంగా అసెంబ్లీలో గట్టిగా పోరాడింది బీఆర్ఎస్సేనన్నారు. పోతిరెడ్డిపాడుకు బొక్క కొట్టి నీళ్లు తీసుకెళ్తుంటే అసెంబ్లీని 30 రోజులు స్తంభింపజేశామంటూ గుర్తు చేశారు. ఒక ఏడాదికే మంత్రి పదవులను గడ్డిపోచల్లా మీ ముఖాన విసిరేసిన చరిత్ర మాదన్నారు. సూర్యుడి మీద ఉమ్మేస్తే నీ పైనే పడుతుంది రేవంత్‌రెడ్డి అన్నారు.సబ్జెక్ట్ లేక చవకబారు మాటలు మాట్లాడుతు న్నావని.. నీ మాటలు టీవీలో చూస్తే పిల్లలు అసహ్యించుకుంటారన్నారు. రాజకీయాల్లో హుందాతనం ఉండాలని వెంకయ్య నాయుడు ఉదయం రేవంత్‌కు చెప్పారని.. రేవంత్ మధ్యాహ్నం చిల్లర మాటలు, అసభ్యపు మాటలు మాట్లాడారన్నారు. ప్రాజెక్టులపై అసెంబ్లీలో చర్చ పెట్టు, నీకు దిమ్మతిరిగే సమాధానం చెప్తాం బిడ్డా అంటూ సవాల్ విసిరారు.

## రాష్ట్ర గీతంగా
# 'జయ జయహే తెలంగాణ'
### రేవంత్ కేబినెట్ ఆమోదం



**హైదరాబాద్క్విక్ టుడే :** రాష్ట్ర అధికారిక గీతంగా 'జయ జయహే తెలంగాణ'కు కేబినెట్ ఆమోదం తెలిపింది. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన నేడు నిర్వహించిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తాత్కాలిక బడ్జెట్ ప్రవేశపెట్టాలని, ఈ నెల 8 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. వాహనాల రిజిస్ట్రేషన్‌లో టీఎస్‌ను టీజీగా మార్చాలని, అలాగే.. తెలం గాణ తల్లి విగ్రహ రూపం, రాష్ట్ర చిహ్నంలోనూ మార్పులు చేయాలని మంత్రివర్గంలో నిర్ణయం తీసుకున్నారు. అలాగే అయిదు వందలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లు విద్యుత్ ఫ్రీ పథకాలపై కూడా క్యాబినేట్ చర్చించింది.. ఈ నెలలో ఈ రెండు పథకాల అమలునకు కార్యచరణకు ఆమోద ముద్ర వేసింది క్యాబినేట్

**నిజాం చక్కెర కర్మాగారాల పునరుద్ధరణపై కమిటీతో రేవంత్ చర్చ**

రాష్ట్రంలో మూతపడ్డ నిజాం చక్కెర కర్మాగారాల పునరుద్ధరణకు వీలైనంత తొందరగా సమగ్ర నివేదికను అందించాలని ముఖ్యమంత్రి కేబినేట్ సబ్ కమిటీకి సూచించారు. బోధన్, ముత్యంపేటలో మూతపడ్డ నిజాం షుగర్ ఫ్యాక్టరీలకు సంబంధించిన పాత బకాయిలు. ఆర్థిక ఇబ్బందులను చర్చించారు. ఆయా ప్రాంతాల్లోని చెరుకు రైతుల అవసరాలు, ఇప్పుడున్న సాధక బాధకాలను సమగ్రంగా చర్చించారు. మూతపడ్డ వాటిని తెరిపించేందుకు ఏమేం చేయాలి, ఏయే మార్గాలను అనుసరించాలో అన్వేషించి తగు సలహాలు సూచనలను అందించాలని రేవంత్ రెడ్డి కమిటీకి సూచించారు. నిర్ణీత గడువు పెట్టుకొని కమిటీ నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా మరోసారి సమావేశమవుదామని సీఎం అన్నారు.చక్కెర కర్మాగారాల పునరుద్ధరణ కమిటీ ఛైర్మన్ గా ఉన్న పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ శ్రీధర్ బాబు తో పాటు మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ శ్రీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, శ్రీ రోహిత్ రావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఏ. చంద్రశేఖర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

## దక్షిణ కరోలినా డెమోక్రటిక్ ప్రైమరీ ఎన్నికల్లో బైడెన్ ఘన విజయం

**అమెరికా:** అగ్రరాజ్యం అమెరికాలో ఈ సంవత్సరం అధ్యక్ష ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో అధికార డెమోక్రటిక్ పార్టీ, ప్రతిపక్ష రిపబ్లికన్ పార్టీ అభ్య



ర్థిత్వాల కోసం ప్రైమరీ ఎన్నికలు జరుగుతున్నాయి. సౌత్ కరోలినా డెమోక్రాటిక్ ప్రైమరీ ఎన్నికల్లో అధ్యక్షుడు జో బైడెన్ ఘన విజయం సాధించారు. బెడైన్‌కు ఇద్దరు అభ్యర్థులు గట్టి పోటీ ఇచ్చినప్పటికీ చివరికి ఆయనే గెలిచారు.

## జైల్లో ఉండాల్సిన అద్వానీకి
# భారతరత్న ఇచ్చారు..
### సీపీఐ నారాయణ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్క్విక్ టుడే :** బీజేపీ అగ్రనేత, రాజకీయ కురువృద్ధుడు ఎల్‌కే అద్వానీకి భారతరత్న ప్రకటించడాన్ని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ తప్పుబట్టారు. జైల్లో ఉండాల్సిన అద్వానీకి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయోధ్య రామ మందిరం నిర్మాణం చేపట్టాలని ఎల్‌కే అద్వానీ ప్రారంభించిన రథయాత్ర మత కల్లోలాలు సృష్టించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అద్వానీకి భారతరత్న ప్రకటన తర్వాత దేశ ప్రజలకు బీజేపీ ప్రభుత్వం ఏం సందేశం ఇవ్వాలని అనుకుంటుందని ప్రశ్నించారు.త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో దేశవ్యాప్తంగా 30-35 స్థానాల్లో సీపీఐ పోటీ చేస్తుందని నారాయణ వెల్లడించారు. ఇండియా కూటమిలో అన్ని పార్టీలను కలుపుకుని పోవాలని కాంగ్రెస్‌కు సూచించారు.

## మార్చి 17లోపు హామీలు నెరవేర్చకపోతే..
# కాంగ్రెస్ పార్టీని బొందపెడతాం
### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్క్విక్ టుడే :** కాంగ్రెస్ పార్టీ 420 హామీ లతో మోసం చేసి అధికారంలోకి వచ్చి ందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వంద రోజులు ఓపిక పడతామని.. మార్చి 17 వరకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే కాంగ్రెస్ పార్టీని బొందపెడతామని స్పష్టం చేశారు. ఆదివారం నిర్వహించిన మల్కాజ్‌గిరి నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. హైదరాబాద్ ప్రజలు బీఆర్ ఎస్‌కు అవకాశం ఇచ్చారని అన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి పట్టం కట్టారని తెలి పారు.జిల్లాల్లో ఉండే ప్రజలను 420 హామీలతో మోసం చేసి కాంగ్రెస్ నేతలు గద్దెనెక్కారు అని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 60 రోజులయ్యిందని.. అప్పుడే కరెంట్ కోతలు స్టార్ట్ అయ్యాయని విమర్శించారు. రైతులకు రైతు బంధు పడలేదని.. ఫ్రీ బస్ వల్ల అడబిడ్డలు కొట్టుకునే పరిస్థితి వచ్చిందని.. ఆరున్నర లక్షల ఆటో డ్రైవర్లు ఆగమైనరని అన్నారు. నోటికొచ్చిన మాటలు అమలుకాని హామీలు చెప్పి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ అన్నారు ఇంకా చేయలేదని మండిపడ్డారు. కోటి 57 లక్షల మహిళలు మహాలక్ష్మి పథకం ఎప్పుడు వస్తుందని చూస్తున్నారని.. తాము కూడా 100 రోజులు ఓపిక పడతామని డెడ్‌లైన్ చెప్పారు. మార్చి 17 వరకు హామీలను నెరవేర్చకపోతే కాంగ్రెస్ పార్టీని బొందపెడుతామని స్పష్టం చేశారు. తిట్ల పురాణం బంద్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి పిలుపునిచ్చారు.100 రోజుల తర్వాత కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజల్లోకి వెళ్లలేరని.. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ప్రజలు తిరగబడుతారని తెలిపారు.



కేంద్రంలో కాంగ్రెస్ వస్తే మేం నెరవేర్చుతామని కాంగ్రెస్ నేతలు అంటున్నారని.. ఆ మాట ఎన్నికల ముందు ఎందుకు చెప్పలేదని కేటీఆర్ ప్రశ్నించారు.

## 9 మంది ఐఏఎస్
# అధికారులు బదిలీ
### సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్‌గా ఎం.హన్మంతరావు



**హైదరాబాద్ క్విక్ టుడే :** తెలంగాణలో 9 మంది ఐఏఎస్ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది.అలాగే ఒక ఐఎఫ్ఎస్ అధికారిని ట్రాన్స్‌ఫర్ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. బీసీ సంక్షేమ శాఖ కమిషనర్‌గా బి.బాల మాయదేవిని నియమించారు. టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్‌ను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి కమిషనర్‌గా బదిలీ చేశారు. ఆమె స్థానంలో టీఎస్‌పీఎస్సీ కార్యదర్శిగా ఇ.నవీన్ నికొలస్‌ను నియమించారు..సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్‌గా ఎం.హన్మంతరావు, ఉద్యానవన డైరెక్టర్‌గా కె.అశోక్‌రెడ్డిని నియమించారు. ఫిషరీస్ కమిషనర్‌గా బి.గోపీకి అదనపు బాధ్యతలు అప్పగించారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా ఎ.నిర్మల కాంతి వెస్లీకి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆమె ప్రస్తుతం మహిళ ఆర్థిక సంస్థ ఎండీగా కూడా కొనసాగుతున్నారు. ఎస్సీ, ఎస్టీ గురుకులాల కార్యదర్శిగా కె.సీతాలక్ష్మిని నియమించారు. హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ ఆఫీసర్‌గా ఫణీంద్ర రెడ్డిని నియమించారు. ఐఎఫ్ఎస్ అధికారి వీఎస్ఎన్‌వీ ప్రసాద్‌ను సివిల్ సప్లయిస్ డైరెక్టర్‌గా బదిలీ చేశారు

## వీఆర్ఏ కుటుంబ సభ్యులకు
# ఉద్యోగాలు ఇవ్వాలి



**గుండాల,క్విక్ టుడే,** గుండాల వీఆర్ఏ గా పని చేస్తూ 60 సంవత్సరాలు దాటిన వీఆర్ఏ వారసులకు ప్రభుత్వం నియమక పత్రాలు అందజేయాలని సిపిఐ మండల కార్యదర్శి అనంతరం రామచంద్రయ్య అన్నారు. రాష్ట్రంలో 3797 మంది వీఆర్ఏ వారసులు ఉన్నారని వీరిని జూనియర్ అసిస్టెంట్, రికార్డ్ అసిస్టెంట్, అటెండర్ కేడర్, పోస్టులో నియమిస్తామని ప్రభుత్వం జీవో విడుదల చేసిన ప్రభుత్వం వారి నియమించడంలో నిర్లక్ష్యం వహించడంతో వారి కుటుంబాలు మనో వేదనకు గురవుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే వారసులకు ఉత్తర్వులు అందజేయాలని అన్నారు.

## సీతరాంపురం సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునితమహేందరేడ్డి



**గుండాల,క్విక్ టుడే,** గుండాల మండలంలోని సీతారాంపురం గ్రామములో సర్పంచ్ మలిపెద్ది మాధవి మాధవరెడ్డి ప్రముఖ దినపత్రిక రిపోర్టర్ ప్రభాకర్ రెడ్డి కుటుంబ సభ్యులను ఇటీవలనే వారి తండ్రి మలిపెద్ది రాజిరెడ్డి సింగల్ విండో మాజీ డైరెక్టర్ అనారోగ్యంతో మరణించడం జరిగింది మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సీతారాంపురం గ్రామంలో కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీరితోపాటు సుదగాని హరిశంకర్ గౌడ్,గడ్డమీది పాండరి, మౌలాలి, రాజు, సాయి చలపతిరావు తదితరులు ఉన్నారు.

## మహిళ కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ గా పసుపులేటి నిర్మలాదేవి



**నల్లగొండ .ఫిబ్రవరి 4, క్విక్ టుడే (ప్రతినిధి) :**
నల్గొండ మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా జాయింట్ సెక్రటరీగా పసుపులేటి నిర్మలాదేవి నియమితులైనారు. నల్లగొండమహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి మహిళా కాంగ్రెస్ జిల్లా జాయింట్ సెక్రెటరీగా పసుపులేటి నిర్మల దేవిని నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పసుపులేటి నిర్మలాదేవి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆశీస్సులు, పార్టీ నేతల సహకారంతోనే తనకు పదవి వచ్చిందని ఆమె అన్నారు. సహకరించిన వారందరికీ ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

## హిమాచల్‌ప్రదేశ్‌లో భారీగా హిమపాతం..!

**హిమాచల్‌ప్రదేశ్:** వింత వాతావరణ పరిస్థితులు నెలకొ న్నాయి. పర్వత ప్రాంతాల్లో దట్టంగా మంచు కురుస్తుండగా.. సిమ్లా సహా పలు ప్రాంతాల్లో వర్షాలు పడుతున్నాయి. వర్షం, మంచు కారణంగా రాష్ట్రంలో చలితీవ్రత పెరిగింది. హిమ పాతం నేపథ్యంలో ఆదివారం ఉదయం వరకు నాలుగు జాతీ య రహదారులతో పాటు 518 రహదారులపై ట్రాఫిక్ నిలిచి పోయింది. అదే సమయంలో 478 పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను ఆఫ్ చేశారు. దీంతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. కులు, లాహౌల్‌లో హిమపాతం కురుస్తుండగా.. అటల్ టన్నెల్ రోహ్‌తంగ్ మీదుగా లాహౌల్‌కు వాహనాల రాక పోకలు నిలిచిపోయాయి. శనివారం అర్ధరాత్రి నుంచి చాలా ప్రాంతాల్లో మంచు పడుతున్నది.ఉత్తర అటల్ టన్నెల్ రోహ్‌తంగ్‌లో 15, దక్షిణ పోర్టల్‌లో 12, సిస్సులో 9 సెంటీ మీటర్ల హిమపాతం కురిసింది. వర్షాలు, మంచు కురుస్తు ఒడడంతో ప్రజల కష్టాలు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని రూట్లలో బస్సులు నిలిచిపోయాయి. దట్టమైన హిమపాతం కార ణంగా గిరిజన ప్రాంతం పాంగికి సంబంధాలు తెగిపోయాయి. పాంగిలోని చాలా పంచాయతీలు నాలుగు రోజులుగా అంధ కారంలో ఉన్నాయి. పాంగి నుంచి కులు, లాహౌల్ మార్గంతో సహా 19 కనెక్టివిటీ మార్గాల్లో ట్రాఫిక్ పూర్తిగా నిలిచిపోయింది. పాంగిలోని సూరల్‌లో రెండు అడుగుల మేర మంచు పేరుకు పోగా.. తాజా మళ్లీ హిమపాతంతో జనం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ధౌలాధర్ కొండలపై మంచు కురుస్తుండగా.. పొగమంచు కారణంగా రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. వాహన చోదకులు లైట్లు వేసుకుని ప్రయాణిస్తున్నారు. పాంగిలో హిమపాతం కారణంగా ఈ నెల 11 వరకు కాలేజీకి సెలవు ప్రకటించారు. రెసిడెన్షియల్ కమిషనర్ రితికా జిందాల్ ఉత్తర్వులు జారీ చేశారు. మండి జిల్లా చలిగాలులతో అల్లాడుతున్నది.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**గుండాల, క్విక్ టుడే,**
గుండాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008-2009 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గుండాల మండల కేంద్రంలోని హేమవతి ఫక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఇందులో మరణించిన ఐదుగురు విద్యార్థుల చిత్రపటాల కు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. గుండాల ఉన్న ప్రభుత్వ పాఠశాలలో దాదాపుగా 180 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల లో చదువుకున్న అతిపెద్ద బ్యాచ్ ఇదే ఇందులో దాదాపుగా 120 మంది విద్యార్థులు హాజరై ఈ కార్యక్రం ఘనంగా నిర్వహించారు. చదువు చెప్పిన ఉపాధ్యాయులు మన్నెఅంజయ్య,పిఇడి రామ్ రెడ్డి, బ్రహ్మాచారి, జైపాల్ రెడ్డి, దేవనబోయున ఐలయ్య, శ్రీపతి నరేందర్, వెంపటి రమేష్, వెంకట్ రెడ్డి, లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తురకల శాపురం ఎంపీటీసీ కోర్నే నరేష్, జవ్వాజి మహేందర్, వెంపటి వినయ్, మోకాళ్ళ వెంకటేష్, పద్మ, నవనీత, అరుణ, స్వప్న, స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.





# ఆర్టీసీ కార్మికుల హామీలు అమలు చేయాలి

**నల్లగొండ, ఫిబ్రవరి 4, క్విక్ టుడే (ప్రతినిధి) :**



కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్టీసీ సంస్థ రక్షణ ,కార్మికుల సంక్షేమం కోసం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నల్గొండ డిపో గౌరవాధ్యక్షులు,సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, రీజియన్ అధ్యక్షులు కందుల నరసింహ కోరారు. ఆదివారం నల్లగొండ బస్టాండ్ లో టిఎస్ఆర్టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ముద్రించిన బుక్ లెట్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల ఆర్టీసీ అభివృద్ధి- ప్రజల సౌకర్యాలు- కార్మికుల సంక్షేమం అనే అంశంపై వివిధ రాజకీయ పార్టీలు కార్మిక సంఘాలతో సదస్సు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఆ సదస్సులో వచ్చిన అభిప్రాయాలను ప్రభుత్వం చేపట్టాల్సిన అంశాలను బుక్ లెట్ ముద్రించి కార్మికులలో విస్తృతంగా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఆర్టీసీని లాభనష్టాల కోణంలో కాకుండా ప్రజా రవాణా సంస్థగా పరిగణించి నిధులు కేటాయించాలని, మహాలక్ష్మి పథకం వలన ఆర్ ఆర్టీసీ కోల్పోతున్న ఆదాయాన్ని ప్రభుత్వం తిరిగి చెల్లించాలని, ఎందుకు రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయింపు జరపాలని డిమాండ్ చేశారు. క్రమంగా అద్దె బస్సుల సంఖ్య తగ్గించి ఆర్టీసీ సొంత బస్సులను కొనుగోలు చేయాలని, అన్ని గ్రామాలకు బస్సులు నడిపేందుకు వీలుగా ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలని కోరారు. ఆర్టీసీ పై విధిస్తున్న అన్ని రకాల పనులను రద్దుచేసి డీజిల్ వ్యాట్ ను కేంద్రం వసూలు చేస్తున్న ఎక్సైజ్ డ్యూటీని తగ్గించాలని, అనుమతి లేకుండా అగ్రిగేటర్స్ పేరుతో తిరుగుతూ ఆర్టీసీ ఆదాయాన్ని కొల్లగొడుతున్న సంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకం వల్ల ఇబ్బందులు రాకుండా స్కూల్, కాలేజీ పిల్లలకు ప్రత్యేక బస్సులు నడిపించాలని కోరారు. కార్మికులపై పని భారం తగ్గించి, వేధింపులు ఆపాలని, నూతన నియమకాలు చేపట్టాలని, సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పిస్తూ అందుకు అవసరమైన చట్టాలను సవరించాలని డిమాండ్ చేశారు. 2017 ,2021 సంవత్సరాల నుండి రావలసిన రెండు పే స్కేల్స్ మరియు వాటి ఏరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. బస్సు డిపోలలో డ్రైవర్, కండక్టర్లకు భోజనశాలలు విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని కోరారు. సంస్థ నుండి విఆర్ఎస్ తీసుకున్న, రిటైర్ అయిన వారికి చెల్లించాల్సిన డబ్బులు వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ ప్రచార కార్యదర్శి కే శ్యాంసుందర్ ,నరసింహయ్య, రాములు, శివలీల, నాగరాజు, కె ఎస్ రెడ్డి, ఎగ్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి



**నల్లగొండ. ఫిబ్రవరి 4( క్విక్ టుడే) :** సమగ్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో నిధులు పెంచి అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం దొడ్డి కొమరయ్య భవన్లో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) నలగొండ ప్రాజెక్టు సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన ఈ పది సంవత్సరాలలో ఐసిడిఎస్ కు క్రమంగా 60 శాతం బడ్జెట్ తగ్గించిందని దీనివలన ఐసిడిఎస్ బలహీన పడిందని అన్నారు. ఈ కాలంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పర్మినెంట్ కనీస వేతనం పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత సుప్రీంకోర్టు ప్రకారం గ్రాడ్యుటీ చెల్లింపు తదితర ఏ ఒక్క సమస్య కేంద్ర ప్రభుత్వం పరిష్కరించలేదని ఆరోపించారు. అంగన్వాడీ ఉద్యోగులకు సకాలంలో వేతనాలు రావడం లేదన, టీఏడీఏలు మొత్తమే చెల్లించట్లేదని ,ఐదు- ఆరు నెలలు కట్టెల బిల్లులు, కూరగాయల బిల్లులు, గ్యాస్ బిల్లులు ఇంటి అద్దెలు పెండింగ్లో ఉంటున్నాయని అన్నారు. అంగన్వాడీ భవనాలు కొత్తగా నిర్మించట్లేదని, ఉన్నవాటికి మౌలిక సదుపాయాలు కల్పించట్లేదని ఆరోపించారు. తక్షణమే పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లాలో నాలుగు సెంటర్లు ఒకచోట కలిపి మోడల్ స్కూల్ నడిపిస్తామని చేస్తున్న ప్రతిపాదనల వలన అంగన్వాడీలకు ఎలాంటి నష్టం జరిగినా ఊరుకునేది లేదని హెచ్చరించారు . అనంతరం నల్లగొండ ప్రాజెక్టు నూతన కమిటీని 21మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె విజయలక్ష్మి ప్రమీల సరిత సముద్రమ్మ మణిరూప సుజాత జ్యోతి అనిత రేణుక నాగమణి తదితరులు పాల్గొన్నారు.



## నాగం ఫౌండేషన్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం

**నల్లగొండ, ఫిబ్రవరి 4,క్విక్ టుడే (ప్రతినిధి) :**
బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి జన్మదిన సందర్భంగా నల్లగొండ పట్టణ కేంద్రంలోని శివాజీ నగర్ ఏకలవ్య స్కూల్ నందు నాగం ఫౌండేషన్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా నాగం ఫౌండేషన్ చైర్మన్ బీజేపీ జిల్లా అధ్యక్షులు డా" నాగం వర్షిత్ రెడ్డి గారు విచ్చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జన్మదిన సందర్భంగా బిజెపి నాయకులు రాజు మా నాగం ఫౌండేషన్ సౌజన్యంతో ఎంతో ప్రేమ ఆప్యాయతలతో ఇక్కడ వార్డులో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉంది అన్నారు. వార్డు లోని ప్రజలకు డాక్టర్ సందీప్ గౌడ్, డాక్టర్ స్వప్న, డాక్టర్ సంధ్య గార్లతో ఉచితంగా షుగర్, బిపి, థైరాయిడ్, బ్లెడ్ టెస్టులతో పాటు ఉచిత వైద్య పరీక్షలు జరిపి అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులను, పండ్లు పంపిణీ చేసారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నల్లగొండ నియోజక వర్గ ప్రజలకు అందించేందుకు మా నాగం ఫౌండేషన్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగం హాస్పిటల్ మేనేజర్ మోహన్ రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది, బిజెపి నాయకులు ,కాలనీ వాసులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము

అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# వికలాంగులకు పింఛన్లు రూ.6వేలకు పెంచాలి

## - ఎన్ పి ఆర్ డి రాష్ట్ర కార్యదర్శి యం అడివయ్య

**నల్లగొండ. ఫిబ్రవరి 4 క్విక్ టుడే (ప్రతినిధి) :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ 6 వేలకు పెంచి వెంటనే అమలు చేయాలని ఎన్ పి ఆర్ డి రాష్ట్ర కార్యదర్శి ఎం అడవయ్య డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నల్గొండ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఆఫన్ అలీ అధ్యక్షతన కేంద్రంలోని పోస్టల్ భావనంలో నిర్వహించారు.అనంతరం 2024క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం అడివయ్య మాట్లాడుతూ మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, వికలాంగులకు ఇచ్చిన ఉచిత ప్రయాణం సౌకర్యం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ఉద్యమ చేస్తామని హేచ్చరించారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం గుర్తించిన 21రకాల వైకాల్యలకు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులను ప్రకటించాలని డిమాండ్ చేశారు. బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు.గత పది సంవత్సరాలనుండి వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులును తెలంగాణ రాష్ట్రంలో భర్తీ చేయడం లేదన్నారు.2016వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. చట్టంలో ఉన్న సౌకర్యాలు వికలాంగులకు ఎందుకు కలిపించడం లేదని ప్రశ్నించారు.2016 ఆర్ పి డబ్ల్యూ డి చట్టం ప్రకారం ప్రభుత్వ శాఖల అధికారులు, వికలాంగుల సంఘాలతో కో ఆర్డినేషన్



కమిటీ వేయాలని డిమాండ్ చేశారు .ప్రతి వికలాంగునికి అంత్యోదయ రేషన్ కార్డు మంజూరు చేయాలని సుప్రీం కోర్టు ఉత్తర్వులు ఉన్న వాటిని ఎందుకు అమలు చేయడం లేదన్నారు. వెంటనే వికలాంగులకు అంత్యోదయ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, షాపింగ్ కంప్లెక్సలో ర్యాంపులు నిర్మించాల నిడిమాండ్ చేశారు.జిల్లాలో వికలాంగులు ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కారం చేయడంలో జిల్లా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.సదరం క్యాంపు దగ్గర కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. మునిసిపల్, జిల్లా పరిషత్ పరిధిలో ఉన్న షాపింగ్ కంప్లెక్స్ లలో వికలాంగులకు ఎందుకు రిజర్వేషన్స్ అమలు చేయడంలేదనిప్రశ్నించారు.జిల్లాలో స్వయం ఉపాధి కోసం దరఖాస్తూ చేసిన వారికి వెంటనే రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రభుత్వ బ్యాంకులు ఇచ్చే రుణలలో 5 శాతం వికలాంగులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో %చీ=ఱ% జిల్లా గౌరవ అధ్యక్షులు పి నర్సిరెడ్డి, జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఆఫన్ అలీ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గంజి మురళీధర్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం పాల్గొన్నారు.

# 8నుంచి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు



**- హనుమాన్ నగర్‌లో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు**
**- దేవాలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు బైరగోని రాజయ్య గౌడ్**

**నల్లగొండ ఫిబ్రవరి 4 క్విక్ టుడే (ప్రతినిధి) :** నల్గొండ పట్టణం పాత బస్తి హనుమాన్ నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు ఫిబ్రవరి 8 నుండి 11 వరకు జరగనున్నాయని ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు బైరగోని రాజయ్య గౌడ్ తెలిపారు. నల్గొండ పట్టణంతో పాటు పరిసర గ్రామాలలో ఉన్న హిందూ బంధువులందరూ కార్యక్రమానికి విచ్చేసి ప్రతిష్టాపన మహోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఆదివారం నల్గొండ పట్టణంలోని పాతబస్తీ హనుమాన్ నగర్ లో నిర్మాణంలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్గొండ పట్టణం పాతబస్తీ హనుమాన్ నగర్ లో 48 ఏళ్ల క్రితం పొట్టిగుట్టగా ఉన్న ప్రాంతంలో హనుమాన్ దేవాలయం నిర్మించాలని అప్పట్లో ఎంతోమంది సంకల్పించారని, అందుకోసం వారు ఎంతో కృషి చేశారని తెలిపారు. నాడు ప్రజల విశ్వాసాల మేరకు హనుమాన్ నగర్ ప్రాంతంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి దీవెనలతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తున్న సందర్భంలో పాతబస్తీలోని అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతో సర్వాంగ సుందరంగా దేవాలయ నిర్మాణం చేయాలని తలపెట్టామని, అది నిర్విఘ్నంగా ముందుకు సాగుతోందని తెలిపారు. ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం ఒక ఎకరం 24 గుంటల భూమిని మంజూరు చేయగా, మరో ఒక ఎకరం 25 గుంటల భూమిని ప్రైవేటు వ్యక్తుల నుండి కొనుగోలు చేసి శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ట్రస్ట్ పేరుతో రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం మూడు ఎకరాల తొమ్మిది గుంటల విస్తీర్ణంలో 12 వేల చదరపు అడుగులతో ఆలయ నిర్మాణం జరుగుతోందని చెప్పారు. గర్భగుడిలో 18 అడుగుల ఏకశిలా శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహంతో దేవాలయ నిర్మాణం సాగుతోందని, ఇది తెలంగాణలోనే మొట్టమొదటి దని, దక్షిణ భారత దేశంలో చూస్తే రెండవదని తెలిపారు. ఆలయ నిర్మాణం మొత్తం స్తపతులు ముత్తు కుమార్, చందూలాల్ ఆధ్వర్యంలో జరుగుతుందని వెల్లడించారు. తమిళనాడు రాష్ట్రంలోని మహాబలిపురంకు చెందిన శిల్పుల ఆధ్వర్యంలో హనుమాన్ ఏకశిలా విగ్రహం తయారు చేయించడం జరిగిందని తెలిపారు. ఆలయ నిర్మాణ కమిటీ కార్యదర్శి బండారు ప్రసాద్ మాట్లాడుతూ.. శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి గుట్టపైకి ఘాట్ రోడ్డు నిర్మాణానికి నల్గొండ మున్సిపాలిటీ నిధులు మంజూరు చేసిందని, ఇందుకు సంబంధించిన పనులు ఇప్పటికే ప్రారంభించామని తెలిపారు. అంతేకాకుండా ఆలయ ప్రాంతంలో వీధి దీపాల ఏర్పాటు, హైమాస్ట్ లైటింగ్, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశామని తెలిపారు. భక్తుల సహాయ సహకారాలతో 18 అడుగుల ఏకశిలా శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహం సిద్ధమయిందని చెప్పారు. ఫిబ్రవరి 11వ తేదీన శ్రీ సంగ్రామ్ మహారాజ్ ,శ్రీ సమర్థ రామదాసు లచే ప్రతిష్టించబడిన శ్రీ హనుమాన్ దేవస్థానం, కొండాపూర్ పీఠం వారి చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 7వ తేదీ నుండి 11వ తేదీ వరకు దేవులపల్లి నాగరాజు శర్మ ఆధ్వర్యంలో మద్దులూరి శ్రీనివాసశర్మ బృందం ఆధ్వర్యంలో దేవాలయంలో వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, హిందూ బంధువులందరూ ఈ మహత్కార్యంలో భాగస్వాములు కావాలని కోరారు. ఏకశిలా హనుమాన్ విగ్రహం ఫిబ్రవరి 7వ తేదీ బుధవారం రోజు నల్గొండ పట్టణానికి చేరుకునే సందర్భంలో నగరం నలువైపుల నుండి ప్రధాన వీధుల గుండా ఘనంగా ఊరేగింపు జరుగుతుందని, ప్రజా ప్రతినిధులు ,పుర ప్రముఖులు, అధికారులు, అనధికారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నల్గొండ పట్టణం పానగల్ రోడ్డు నుండి ఒక ఊరేగింపు, గొల్లగూడ ప్రాంతం నుండి ఒక ఊరేగింపు, దేవరకొండ రోడ్డు ప్రాంతం నుండి మరో ఊరేగింపు పెద్ద గడియారం చౌరస్తాకు చేరుకుంటాయని ,అక్కడి నుండి హనుమాన్ విగ్రహంతో కలిసి శోభాయాత్ర పాతబస్తీ వరకు వైభవోపేతంగా జరుగుతుందని తెలిపారు. ఎంతోమంది త్యాగాల ఫలితంగా పాతబస్తీ వాసుల చిరకాల వాంఛ నెరవేరుతున్న శుభ సందర్భంలో దేవాలయ నిర్మాణం కోసం ఊపిరిసలపని పోరాటం చేసిన వారిలో కొంతమంది ప్రస్తుతం భౌతికంగా లేనప్పటికీ,వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ దివ్య హనుమాన్ మందిరం నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. శాశ్వత అధ్యక్షులు వేయన పల్లి లక్ష్మణరావు,బైరవని రాజయ్య గౌరవ అధ్యక్షులు, వీరెల్లి చంద్రశేఖర్ ఉపాధ్యక్షులు, బండారు ప్రసాద్ కార్యదర్శి, గార్లపాటి వెంకటయ్య, ఇటికాల కృష్ణయ్య, కంది సూర్యనారాయణ గౌరవ సలహాదారులు, దాసోజు యాదగిరి, రేవల్లి కాశమ్మ, రావిరాల వెంకట్, నాగం వర్షిత్ రెడ్డి, నున్నరి రామిరెడ్డి, బొడ్డుపల్లి సతీష్, సిరుగుల్లా యాదగిరి, భాషాపాక హరికృష్ణ మరియు దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తల్లి ఇంటికి కన్నం వేసిన కూతురు..

## సోదరి పెళ్లి కోసం ఉంచిన నగలు చోరీ

**న్యూఢిల్లీ:** తల్లి ఇంటికి కూతురు కన్నం వేసింది. చెల్లి పెళ్లి కోసం ఉంచిన నగలు, నగదును చోరీ చేసింది. దర్యాప్తు చేసిన పోలీసులు చివరకు ఇంటి దొంగను పట్టుకున్నారు. పెద్ద కుమార్తె బురఖా ధరించి ఈ చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. నగలు, నగదును స్వాధీనం చేసుకున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. జనవరి 30న ఉత్తమ్ నగర్ ప్రాంతానికి చెందిన కమలేష్ అనే మహిళ స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్లింది. ఆ రోజు మధ్యాహ్నం తాను ఇంట్లో లేనప్పుడు బీరువాలో దాచిన లక్షల విలువైన నగలు, రూ.25,000 చోరీ అయ్యాయని ఫిర్యాదు చేసింది.కాగా, కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆ ఇంటిని పరిశీలించారు. మెయిన్ డోర్, బీరువా చెక్కుచెదరకుండా ఉండటంతో ఆ ఇంట్లోకి బలవంతంగా ఎవరూ ప్రవేశించలేదని గ్రహించారు. దీంతో ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. బురఖా ధరించిన మహిళ ఆ ఇంట్లోకి ప్రవేశించినట్లు తెలుసుకున్నారు. కమలేష్ పెద్ద కుమార్తె అయిన 31 ఏళ్ల శ్వేతగా గుర్తించారు. ఆమెను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు.

మరోవైపు కొంతకాలంగా తల్లి ఇంట్లోనే ఉన్న శ్వేత అప్పులపాలైంది. వాటి నుంచి బయటపడేందుకు చెల్లి పెళ్లి కోసం ఉంచిన నగలను చోరీ చేయాలని భావించింది. దీని కోసం ప్లాన్ వేసింది. జనవరిలో తల్లి ఇంటి నుంచి బయటకు వచ్చి వేరే ఇంట్లో ఉంటున్నది. దీంతో తన పనుల తర్వాత తల్లి ఆమె వద్దకు వచ్చేది.కాగా, జనవరి 30న తన ఇంటికి వచ్చిన తల్లి వద్ద ఉన్న ఇంటి తాళాలను శ్వేత కాజేసింది. కూరగాయలు కొనే నెపంతో బయటకు వెళ్లింది.



# నెట్టింట గ్రీన్ పాస్తా వీడియో వైరల్



క్రీమీ, టేస్టీ పాస్తా అంటే ఇష్టపడని వారంటూ ఉండరు. వివిధ సాస్‌లతో ఈ ఇటాలియన్ డెలికసీ తన టేస్టీ ఫ్లేవర్‌తో ప్రపంచమంతా పాపులరైంది. అయితే మన భిన్న సాస్‌లతో పాస్తాను ఎంజాయ్ చేసినా ఇప్పటివరకూ గ్రీన్ సాస్‌తో పాస్తాను సర్వ్ చేయడం గురించి ఇప్పటివరకూ విని ఉండరు.అయితే వైరల్ వ్యాన్ గర్ల్‌గా పేరొందిన ప్రియా గ్రీన్ పాస్తాతో నెట్టింట సందడి చేస్తోంది. ఈ న్యూ పాస్తా రెసిపీని ఆమె తన ఇన్‌స్టా ఖాతాలో పోస్ట్ చేయడంతో ఈ క్లిప్ ఇన్‌స్టంట్‌గా వైరల్ అవుతోంది. అయితే ఈ వీడియోపై నెటిజన్ల నుంచి మిశ్రమ స్పందన లభించింది.ఈ పోస్ట్‌కు డెలిషియస్ గ్రీన్ పాస్తా అని క్యాప్షన్ ఇచ్చింది. ఈ వీడియో ఏకంగా 72 లక్షల వ్యూస్‌ను రాబట్టగా 267 లైక్స్ లభించాయి. వెన్న, జున్ను యాడ్ చేయనంతవరకూ ఇది హెల్దీయేనని ఓ యూజర్ కామెంట్ చేయగా, పాస్తాలో కొత్తిమీర, ఇంగువనా మరో యూజర్ సెటైర్ వేశారు.

# జైల్లో ఉండాల్సిన అద్వానీకి భారతరత్న ఇచ్చారు..

## సీపీఐ నారాయణ సంచలన వ్యాఖ్యలు



బీజేపీ అగ్రనేత, రాజకీయ కురువృద్ధుడు ఎల్‌కే అద్వానీకి భారతరత్న ప్రకటించడాన్ని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ తప్పుబట్టారు. జైల్లో ఉండాల్సిన అద్వానీకి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయోధ్య రామ మందిరం నిర్మాణం చేపట్టాలని ఎల్‌కే అద్వానీ ప్రారంభించిన రథ యాత్ర మత కల్లోలాలు సృష్టించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అద్వానీకి భార తరత్న ప్రకటన తర్వాత దేశ ప్రజలకు బీజేపీ ప్రభుత్వం ఏం సందేశం ఇవ్వాలని అనుకుం టుందని ప్రశ్నించారు.త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో దేశవ్యాప్తంగా 30-35 స్థానాల్లో సీపీఐ పోటీ చేస్తుందని నారాయణ వెల్లడించారు. ఇండియా కూటమిలో అన్ని పార్టీలను కలుపుకుని పోవాలని కాంగ్రెస్‌కు సూచించారు.

# సీఎస్ఐఆర్-యూజీసీ నెట్ డిసెంబర్ 2023 ఫలితాలు విడుదల




జాయింట్ సీఎస్ఐఆర్-యూజీసీ నెట్ డిసెంబర్-2023 ఫలితాలు విడుదలయ్యాయి. ఇవాళ (ఆదివారం) 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ' ఫలితాలను విడుదల చేసింది. అభ్యర్థులు తమ అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలతో అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను చూసు కోవచ్చు.కాగా, డిసెంబర్ 26, 27, 28 తేదీల్లో దేశవ్యాప్తంగా మొత్తం 356 కేంద్రాల్లో జాయింట్ సీఎస్ఐఆర్-యూజీసీ నెట్ పరీక్ష జరిగింది. మొత్తం 2,19,146 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 1,75,355 మంది హాజరయ్యారు. సైన్స్ సబ్జెక్టుల్లో పరిశోధనలకు అవకాశం కల్పించే జేఆర్ఎఫ్‌తోపాటు లెక్చరర్‌షిప్/అసిస్టెంట్ ప్రొఫెసర్ అర్హతల కోసం ఎన్‌టీఏ ఈ పరీక్షను నిర్వహిస్తోంది.ఈ పరీక్ష ద్వారా జేఆర్ఎఫ్‌కు అర్హత పొందితే సీఎస్ఐఆర్ పరిధిలోని రిసెర్చ్ సెంటర్లు, విశ్వవిద్యాలయాల్లో పీహెచ్‌డీకి దరఖాస్తు చేసుకోవచ్చు. లెక్చరర్‌షిప్‌కు అర్హత పొందితే విశ్వవిద్యాలయాలు లేదా డిగ్రీ కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేసే అవకాశం లభిస్తుంది.ఫలితాలు ఎలా చూసుకోవాలి..?ముందుగా అధికారిక వెబ్‌సైట్ సందర్శించాలి. హోమ్ పేజీలో చీజు అనే లింక్‌పై క్లిక్ చేయాలి. అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ ఎంటర్ చేయాలి. మీ ఫలితాలు తెరపై కనిపిస్తాయి. అనంతరం స్కోర్‌కార్డును డౌన్‌లోడ్ చేసుకొని భద్రపర్చుకోవాలి.

# తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ



**తిరుమల :** కలియుగ ప్రత్యక్షదైవంగా కొలువబడుతున్న వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భక్తులు తిరుమల చేరుకుంటున్నారు. దీంతో ఆదివారం సెలువు దినం కావడంతో 20 కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 16 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీఅధికారులు వివరించారు.నిన్న స్వామివారిని 69,232 మంది భక్తులు దర్శించుకోగా 26,536 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు చెల్లించుకున్న మొక్కుల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.22 కోట్లు వచ్చిందని తెలిపారు.

# అందరి తలరాత దేవుడు రాస్తే..

## నా తలరాత జగన్ రాస్తారు..

### మంత్రి అమర్‌నాథ్ కీలక వ్యాఖ్యలు



వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పోటీపై మంత్రి గుడివాడ అమర్‌నాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అందరి తలరాతలు దేవుడు రాస్తే.. తన తలరాతను మాత్రం జగన్ రాస్తారని వ్యాఖ్యానించారు. పార్టీ కోసం, జగన్ కోసం తాను త్యాగానికి సిద్ధమని స్పష్టం చేశారు. ఆదివారం వైజాగ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ.. తాను జగన్‌కు నమ్మిన బంటునని.. ఆయన తీసుకున్న ఏ నిర్ణయానికి అయినా కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు.వైసీపీ మళ్లీ అధికారంలోకి రావాలని అమర్‌నాథ్ అన్నారు. జగన్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకురావడం చారిత్రక అవసరమని తెలిపారు. జగన్ ఒక అర్జునుడు అని.. ఆయన సైన్యంలో అమర్‌నాథ్ ఒక సైనికుడు అని పేర్కొన్నారు. జగన్ తనకు అనేక పదవులు ఇచ్చారని గుర్తు చేశారు. తనకు చిన్న వయసులోనే అనకాపల్లి ఎంపీగా పోటీ చేసే అవకాశాన్ని జగన్ ఇచ్చారని తెలిపారు. పార్టీ ఎవరినీ వదలుకోదని అమర్‌నాథ్ తెలిపారు.

ఒకవేళ ఎవరైనా వెళ్లిపోతే అది వారి ఇష్టమేనని అన్నారు.టీడీపీ-జనసేన మధ్య సీట్ల పంపకం విషయంలో చంద్రబాబు- పవన్‌కళ్యాణ్ భేటీపైనా అమర్‌నాథ్ సెటైర్లు వేశారు. పవన్ కళ్యాణ్ ఒంటరిగా రెండు సీట్లు ప్రకటిం చినప్పుడు కాపోడు.. మగోడు అనుకున్నా అని అన్నారు. కానీ 25-30 సీట్లకు జనసేన ఒప్పుకు న్నట్లు ప్రచారం జరుగుతోందని తెలిపారు. అదే జరిగితే జనసేన నాయకులు బాధప డకతప్పదని అన్నారు. జనసేనకు ఉన్న బలమెంతో.. టీడీపీతో సర్దుబాటుతోనే తేలిపోతుందని విమర్శించారు.

## వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు

### రేవంత్ ఎదురుదాడి : జగదీశ్‌రెడ్డి



తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకే సీఎం రేవంత్‌రెడ్డి కేసీఆర్‌పై ఎదురుదాడి చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి విమర్శించారు. నల్లగొండలో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించి అన్యాయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు చెప్పుదెబ్బలు కొడతారన్నారు. కేంద్ర ప్రభుత్వంతో సీఎం రేవంత్ లాలూచీ పడి ప్రాజెక్టులను అప్పగించారన్నారు. కేసీఆర్ మాట్లాడక ముందే కాంగ్రెస్ నేతలు ఉలిక్కి పడుతున్నారని విమర్శించారు. కృష్ణా జలాల విషయంలో ప్రాజెక్టులు అప్పగించి.. కాంగ్రెస్ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందన్నారు. తెలంగాణకు అసలైన ద్రోహులు కాంగ్రెస్ నేతలేనన్నారు. కృష్ణా జలాలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అసెంబ్లీలో మేమే నిలదీస్తామన్నారు. ఎవరు ద్రోహులు తేల్చుకుందామన్నారు. కేంద్రానికి తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెట్టారని ఆయన మండిపడ్డారు.

## భార్యపై అనుమానం..

## ఉలితో కోసి చంపిన భర్త..!



అనుమానం పెనుభూతమై ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. భార్య ఇతరులతో వివాహేతర సంబంధం పెట్టుకుందని అనుమానించిన ఓ భర్త ఆమెను కలపను చెక్కే ఉలితో కోసి చంపాడు. దేశ రాజధాని ఢిల్లీలోని బురారి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. శనివారం తెల్లవారుజామున సత్య విహార్ ఏరియాలో ఓ 40 ఏళ్ల మహిళ రక్తపు మడుగులో పడి ఉందని సమాచారం అందుకున్న బురారీ పోలీసులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. ఆమెను హుటాహుటిన బురారీ ప్రభుత్వ అస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆమె మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు.ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టగా.. ఆమె భర్తే హత్య చేసినట్టుగా తేలింది. తన భార్య ఈ మధ్య తనను దూరం పెడుతోందని, ఇతరులతో వివాహేతర సంబంధం కారణంగానే ఆమె అలా చేస్తోందనే అనుమానంతో హత్య చేశానని నిందితుడు పోలీసులకు చెప్పాడు. పోలీసులు నిందితుడిని అదపులోకి తీసుకుని కోర్టులో హాజరుపర్చారు.

## న్యాయ వ్యవస్థలో టెక్నాలజీ వాడకంతో సమూల మార్పులు




న్యాయ వ్యవస్థలో టెక్నాలజీ వాడకంతో మొత్తం వ్యవస్థ సరళతరం అవుతుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. ఢిల్లీలో ఆదివారం జరిగిన కామన్‌వెల్త్ అటార్నీస్ సొలి సిటర్స్ జనరల్ సదస్సును ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ న్యాయ వ్యవస్థను అందరికీ అందుబాటులో ఉండేలా, జవాబుదారీతనంతో, పరిమిత ఖర్చులో న్యాయం అందేలా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు.ఈ దిశగా సరైన ఫలితాలు సాధించాలంటే న్యాయ వ్యవస్థలో టెక్నాలజీ వాడకం పెరగడం కీలకమని స్పష్టం చేశారు. 19వ శతాబ్ధపు చట్టాలతో 21వ శతాబ్ధంలో మనం న్యాయాన్ని ప్రసాదించలేమని పేర్కొన్నారు. సవాళ్లతో కూడిన సంక్లిష్ట సమయంలో న్యాయ వ్యవస్థలో సాంకేతికతతోనే మొత్తం న్యాయ ప్రక్రియను సరళతరం చేయవచ్చని అమిత్ షా అన్నారు.

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూ డు చట్టాల అమలుతో భారత క్రిమినల్ జస్టిస్ వ్యవస్థ ప్రపంచంలోనే అత్యంతాధునిక క్రిమినల్ జస్టిస్ వ్యవస్థగా ఎదుగుతుందని షా పేర్కొన్నారు. ఇక ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా హాజరయ్యారు.

## ఇంధనం లేక ఆగిన పోలీస్ వాహనం..

### నిందితులతో నెట్టించిన వైనం



**పాట్నా:** పోలీస్ వాహనంలో ఇంధనం లేక మార్గమధ్యలో ఆగిపోయింది. దీంతో కోర్టుకు తరలిస్తున్న నిందితులతో ఆ పోలీస్ వాహనాన్ని కొంత దూరం తోయించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బీహార్‌లోని భాగల్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆ రాష్ట్రంలో మద్యపాన నిషేధం అమలులో ఉంది. అయితే నలుగురు వ్యక్తులు మద్యం సేవిస్తూ పోలీసులకు పట్టుబడ్డారు. దీంతో ఆ నిందితులను పోలీస్ వాహనంలో కోర్టుకు తీసుకెళ్తున్నారు.కాగా, పోలీస్ వాహనంలో ఇంధనం నిండుకోవడంతో కచాహరి చౌక్ సమీపంలో రోడ్డుపై ఆగిపోయింది. దీంతో అందులో కోర్టుకు తరలిస్తున్న నలుగురు నిందితుల చేతులను తాళ్లతో కట్టారు. వారితో ఆ పోలీస్ వాహనాన్ని సుమారు అర కిలోమీటరు దూరం వరకు పోలీసు అధికారులు తోయించారు. గమనించిన స్థానికుల్లో కొందరు దీనిని తమ మొబైల్ ఫోన్లలో రికార్డ్ చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో పోలీసుల తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి.

### పీఠాధి, మఠాధిపతుల సూచనలతో ధర్మప్రచార కార్యక్రమాలు

### : తిరుమల పెద్దజీయర్ స్వామి




**తిరుమల :** దేశంలోని పీఠాధి , మఠాధి పతులు, స్వామీజీల సూచనలు, సలహాల ఆధారంగా టీటీడీ ధార్మిక ప్రచారం చేస్తుందని తిరుమలపెద్దజీయర్ స్వామి అన్నారు. తిరుమలలో నిర్వహిస్తున్న వేంకటేశ్వర ధార్మిక సదస్సు ఆదివారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవారి చెంత ధార్మిక సదస్సు నిర్వహించడం సంతోషకరమని అన్నారు. ప్రస్తుత సదస్సు ద్వారా తిరిగి ధార్మిక కార్యక్రమాలను వేగవంతం చేస్తారని వెల్లడించారు.చిన్నజీయర్ స్వామి మాట్లాడుతూ పూర్వయుగాల్లో యజ్ఞయాగాది క్రతువులు చేస్తే మోక్షం లభించేదని, కలియుగంలో నామసంకీర్తన చేస్తే చాలు భగవంతుని కృప తప్పక కలుగుతుందని పేర్కొన్నారు. భగవన్నామస్మరణతో భక్తులు తమ కష్టాలను దూరం చేసుకుని, ముక్తి మార్గం వైపు పయనించవచ్చని సూచించారు. తాను అభ్యుదయ రాజకీయాల్లో ఉన్న సమయంలో కూడా భగవంతుడిని, సనాతన హిందూ ధర్మాన్ని వ్యతిరేకించలేదని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి స్పష్టం చేశారు.ధార్మిక సదస్సులో స్వామీజీలు అందించే సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకుని సనాతన హైంధవ ధర్మం పరిఢవిల్లేలా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. సదస్సులో ఈవో ఏవి.ధర్మారెడ్డి, టీటీడీ జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సీవీఎస్వో నరసింహ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# మంకీ ఫీవర్ కలకలం..!

## పొరుగు రాష్ట్రంలో 31 మందికి సోకిన కేఎఫ్‌డీ..!

కర్నాటకలో మంకీ ఫీవర్ కేసులు భారీగా పెరుగుతున్నాయి. ఉత్తర కన్నడ జిల్లాలో వేగంగా విస్తరిస్తున్నట్లుగా ఆరోగ్యశాఖ అధికారులు పేర్కొన్నారు. ఇప్పటి వరకు 31 మంది వరకు సోకగా.. ఇందులో 12 మంది ఆసుపత్రిలో చేరారు. మిగతా వారంతా ఇంట్లోనే చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం అందరి పరిస్థితి నిలకడగానే ఉందని, ఇంత వరకు ఎలాంటి తీవ్రమైన కేసులు నమోదు కాలేదని అధికారులు పేర్కొన్నారు. మంకీ ఫీవర్ తొలి కేసు జనవరి 16న నమోదైంది. మంకీ ఫీవర్‌ను క్యాసనూర్ ఫారెస్ట్ డిసీజ్ పేరుతోనూ పిలుస్తుంటారు.

ఇది జంతవుల నుంచి మనుషులకు సోకుతుంది. కోతుల్లో కనిపించే పేలు మనుషులను కాటు వేయడం ద్వారా ఇది మనుషులకు సోకుతుంది. మంకీ ఫీవర్ దేశంలోని కర్నాటక, మహారాష్ట్ గోవాలో ఎక్కువగా కేసులు నమోదయ్యాయి. మంకీ ఫీవర్ కొన్ని పరిస్థితుల్లో ప్రాణాంతకంగా మారే అవకాశం ఉంటుందని ఆరోగ్య నిపుణులు పేర్కొన్నారు. కేడీఎఫ్‌తో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మంకీ ఫీవర్‌తో



ఒక్క సారిగా ఆకస్మికంగా జ్వరం, తీవ్రమైన కండరాల నొప్పి, అలసట తదితర లక్షణాలు కనిపిస్తాయని వైద్య నిపుణులు పేర్కొన్నారు.వ్యాధి తీవ్రత పెరుగుతున్న సమయంలో వాంతులు, విరేచనాలు తదితర సమస్యలుంటాయని తెలిపారు. మంకీ ఫీవర్ తీవ్రమైన సందర్భాల్లో ముక్కు నుంచి రక్తస్రావం, చిగుళ్ల నుంచి రక్తస్రావం జరుగుతుందని ఆరోగ్య నిపుణులు చెప్పారు. కొందరు వ్యక్తుల్లో వణుకు, అసాధారణంగా నడక, మానసిక గందరగోళం, కొత్తగా నాడీ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. మంకీ ఫీవర్ బారినపడిన సమయంలో లక్షణాలు ముందుగానే గుర్తించి సరైన చికిత్స సరైన చికిత్స తీసుకోవాలని వైద్యులు సూచిసున్నారు. అయితే, ఈ కేఎఫ్‌డీకి నిర్ధిష్టంగా చికిత్స ఏమీ లేదు. అయితే లక్షణాలను గుర్తించడం ద్వారా సంబంధిత సమస్యల ప్రమాదాలను తగ్గించేందుకు అవకాశం ఉంటుంది. మంకీ ఫీవర్ నుంచి తమను తాము రక్షించుకోవడం చాలా ముఖ్యమని ఆరోగ్య నిపుణులు సూచించారు. కేఎఫ్‌డీకి వ్యాక్సిన్లు అందుబాటులో ఉండగా.. ఇవి ఇన్ఫెక్షన్‌ను నిరోధించడంలో సహాయపడతాయని వైద్య నిపుణులు పేర్కొన్నారు. మంకీ ఫీవర్ ప్రభావిత ప్రాంతాల్లో నివసించే వ్యక్తులంతా పేల బారినపడకుండా ఉండేందుకు ఒంటిని కప్పి ఉంచేలా దుస్తులు ధరించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# ఎమ్మెల్యేల కొనుగోలు ఆరోపణల కేసు..

## ఢిల్లీ మంత్రి అతిషి ఇంటికి క్రైమ్ బ్రాంచ్ పోలీసులు

ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు బీజేపీ ప్రయత్నించిందన్న ఆరోపణల కేసులో ఢిల్లీ మంత్రి అతిషికి నోటీసులు అందించేందుకు క్రైమ్ బ్రాంచ్ పోలీసులు ఆమె నివాసానికి వెళ్లారు. తాము వెళ్లిన సమయంలో ఆమె ఇంట్లో లేరని సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. ఆమెకు నోటీసులు అందజేయడానికి మరోసారి వస్తామని చెప్పారు.కాగా పోలీసులు తీసుకొచ్చిన నోటీసులను తన కార్యాలయ సిబ్బందికి అందించాలని అతిషి చెప్పినా.. అందుకు వారు నిరాకరించినట్లు తెలుస్తోంది. ఇదే కేసు దర్యాప్తులో భాగంగా సీఎం కేజ్రీవాల్‌కు కూడా ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు శనివారం నోటీసులు అందజేశారు. ఆరోపణలకు సంబంధించి మూడు రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని ఆ నోటీసులలో ఆదేశించారు.కొనుగోలు చేసేందుకు భాజపా నేతలు సంప్రదింపులు జరిపిన ఆప్ ఎమ్మెల్యేల పేర్లను వెల్లడించాలని పేర్కొన్నారు. కాగా, ఆప్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని జనవరి 27న అతిషి, కేజ్రీవాల్ ఆరోపించారు. ఒక్కో సభ్యుడికి రూ.25 కోట్లు ఇవ్వజూపినట్లు వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు టికెట్ కూడా ఆఫర్ చేసినట్లు తెలిపారు. దాంతో తమపై తప్పుడు ఆరోపణలు చేశారని బీజేపీ పోలీసులకు ఫిర్యాదు చేసింది.



# పొట్టపై స్ట్రెచ్ మార్క్స్‌తో ఇబ్బంది పడుతున్నారా..

## ఆ గుర్తులు తుడిచేయండిలా !

స్ట్రెచ్ మార్క్స్.. చర్మాన్ని చీల్చుకుంటూ వచ్చినట్టుగా కనిపించే చారలు. వీటి కారణంగా మహిళలు కొన్ని రకాల వస్త్రాలకు దూరంగా ఉంటారు. బయటికి కనిపించకుండా రకరకాల ప్రయత్నాలు చేస్తారు. స్ట్రెచ్ మార్క్స్.. చాలా సందర్భాల్లో ప్రసవం తర్వాత వస్తాయి. ఊబకాయం, వ్యాయామం వల్ల కూడా రావచ్చు.ఒకసారి వస్తే జీవితాంతం ఉండిపోతాయని చాలా మంది నమ్మకం. కానీ వాటిని వదిలించుకోడానికి ఒక ఉపాయం ఉంది. అయిదు టేబుల్ స్పూన్ల కాఫీపొడి, మూడు టేబుల్ స్పూన్ల కొబ్బరినూనె, ఓ టేబుల్ స్పూన్ అలొవెరా జెల్, ఇవన్నీ కాస్త కరిగేందుకు చుక్క నీరు.. ఈ మిశ్రమంతో సున్నితంగా మసాజ్ చేసుకుంటే.. స్ట్రెచ్ మార్క్స్ తగ్గిపోతాయని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే..

కాఫీలోని యాంటీఆక్సిడెంట్స్ చర్మానికి మేలు చేస్తాయి. చర్మంమీది మృత కణాలను తొలగించి, రక్తప్రసరణను మెరుగుపరుస్తాయి. చర్మంలో తగినంత తేమను సమకూర్చిమృదువుగా మారుస్తాయి.కొబ్బరినూనెకు హానికర సూక్ష్మక్రిములను సంహరించే శక్తి ఉంది. అందులోని ఇ, కె విటమిన్లు చర్మానికి మేలు చేస్తాయి. కొబ్బరినూనెలోని అమైనో యాసిడ్స్ చర్మకణాలను ఆరోగ్యంగా ఉంచుతాయి.అలొవెరాలో ఉండే వాపు ను తగ్గించే లక్షణం ఎలాంటి చర్మ సమస్యకైనా ఉపయోగపడుతుంది. ఇందులోని కొలా జెన్ వల్ల చర్మానికి సాగే గుణం పెరుగుతుంది.వారానికి రెండు మూడుసార్లు ఈ మిశ్రమాన్ని అవసరం ఉన్నచోట రాయాలి. ఓ అయిదు నిమిషాల పాటు స్ట్రెచ్ మార్కుల మీద వలయాకారంగా మర్దన చేయాలి.



# గాడిదకు రంగేసినంత మాత్రాన సింహంగా మారదు..

## సీఎం రేవంత్‌పై సతీష్ రెడ్డి ఫైర్

**హైదరాబాద్ :** నువ్వు సిగ్గులేనోడివి.. నీ మాటలు రండ మాటలు.. నీ చేతలు రండ చేతలు.. అంటూ సీఎం రేవంత్ రెడ్డి సోషల్ మీడియా కన్వీనర్ వై.సతీష్ రెడ ఫైర్ అయ్యారు. కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించిన విషయంపై ఘాటుగా స్పందించారు. సీఎం పదవికి ఉన్న గౌరవాన్ని రేవంత్ రెడ్డి పూర్తిగా తగ్గించేస్తున్నారు.గౌరవప్రదమైన పదవిలో ఉండి అవాస్తవాలు, అర్ధసత్యాలు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని సీఎం, కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు. అసలు తెలంగాణ రాష్ట్ర పునర్విభజన చట్టాన్ని రూపొందించింది ఎవరు.? ఆ కమిటీలో ఉన్నది ఎవరు.? అందులో కేసీఆర్ ఉన్నారా.? బిల్లు తయారైన నాడు కేంద్రంలో అధికారంలో ఉన్నది మీ కాంగ్రెస్ పార్టీనే కదా అని ప్రశ్నించారు.కేసీఆర్‌కు చెప్పే చట్టంలో పొందుపరిచారని చెబుతున్న రేవంత్ రెడ్డి అవివేకానికి ఏం అనాలో అర్థం కావడం లేదన్నారు. నిజంగానే అన్ని అంశాలు కేసీఆర్ కు చెప్పి చేరిస్తే.. నీళ్ల వివాదం, ఏడు మండలాలు లాగేసుకోవడం ఇవన్నీ ఎందుకు ఉండేవి.? ఆనాడు ప్రాజెక్టులను కేంద్రానికి అప్పజెప్పాలని.. కేంద్రంలో ఉన్న మీరే చట్టంలో పెడతారు. ఇవాళ మీరే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి చట్టాలను కేంద్రం చేతుల్లో పెడతారు.ఇంత సిగ్గుమాలిన పని ఏమైనా ఉందా..

కేసీఆర్‌పూ ఇష్టమొచ్చినట్టు మాట్లాడతారు. ఇంతకంటే



సిగ్గుమాలిన పని ఏమైనా ఉందా.? అని నిలదీశారు.మీరు చెప్పినట్టు 2021లోనే ప్రాజెక్టు అప్పగించడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అంగీకరిస్తే ఇప్పటిదాకా ఎందుకు ఆగింది.? రెండు నెలల క్రితం వరకు బీఆర్ఎస్ ప్రభుత్వమే కదా ఉంది. అయినా కేంద్రానికి ఎందుకు అప్పగించలేదన్నారు. మీరు వచ్చీ రాగానే ఆగమేఘాలమీద కేంద్రం చేతుల్లో ఎందుకు పెట్టారు. వాస్తవానికి కృష్ణా బోర్డు ముందు తెలంగాణ ప్రభుత్వం కొన్ని షరతులు పెట్టింది.ఆ షరతులకు ఒప్పుకుంటేనే కేంద్రానికి అప్ప గిస్తామని చెప్పింది. కానీ రేవంత్ రెడ్డి సర్కారు అప్పనంగా కేంద్రంలో చేతుల్లో పెడతామని చెప్పి.. ప్రజల్లో వ్యతిరేకత వచ్చే సరికి మాట మార్చిందని పేర్కొన్నారు. మీటింగ్ మినిట్స్‌లో తప్పు రాశారని.. దాన్ని సవరించాలని బోర్డుకు లేఖ రాశామని కొత్త డ్రామా మొదలు పెట్టారు. పోతిరెడ్డిపాడుకు వ్యతిరేకంగా ఆనాడు కొట్లాడింది టీఆర్ఎస్ పార్టీ నాయకులే.పదవులను సైతం పణంగా పెట్టి కొట్లాడి పదవులను సైతం వదిలేశారు. కానీ ఆనాడు నువ్వు ఎక్కడున్నవ్ రేవంత్ రెడ్డి.? చంద్రబాబు సంకలో కూర్చోని తెలంగాణకు అన్యాయం జరుగుతున్నా.. నవరంధ్రాలు మూసుకుని కూర్చున్నావని మండిపడ్డారు. ఇవాళ వచ్చి శుద్ధపూస మాటలు చెప్పినంత మాత్రానా నువ్ గొప్పోడివైపోవు. రేవంత్ రెడ్డి మొదట భాష మార్చుకోవాలని సూచించారు. ఆయన ఉన్నది ముఖ్యమంత్రి పదవిలో అనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. మీ మాటలను, మీ చేతలను అన్నింటిని ప్రజలను గమనిస్తున్నారు.

గొప్పవాళ్లను తిడితే పెద్దోళ్లు కారు..గొప్పవాళ్లను తిట్టినంత మాత్రానా గొప్పవాడివైపోతావని అనుకుంటున్నావేమో.. కానీ గాడిదకు రంగేసినంత మాత్రానా సింహంగా మారదనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం మీద శ్రద్ధ పెట్టు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో ఒకటే పని నడుస్తోంది. తప్పు చేయడం దాన్ని గత ప్రభుత్వం మీదకు నెట్టివేస్తుందని ఆరోపించారు.అందులోనూ ఏదైనా మంచి ఉంటే తమ ఖాతాలో వేసుకోవడం చేస్తోంది.

# మనీలాండరింగ్, కేవైసీ ఉల్లంఘనలే

## మనీలాండరింగ్ జరుగుతుందన్న ఆందోళన

**న్యూఢిల్లీ :** మనీలాండరింగ్ జరుగుతుందన్న ఆందోళన, నో యువర్ కస్టమర్ (కేవైసీ) నిబంధనల ఉల్లంఘనలతో పాటు పేటీఎం వ్యాలెట్, సంబంధిత బ్యాంక్‌ల మధ్య వందల కోట్ల రూ పాయిల సందేహాస్పద లావాదేవీలు జరగడంతో పేటీఎం బ్యాం క్‌పై రిజర్వ్‌బ్యాంక్ నిషేధం విధించినట్టు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. తక్షణమే డిపాజిట్ల సేకరణను నిషేధించడంతో పాటు పరపతి లావాదేవీల నిర్వహణ, కస్టమర్ ఖాతాలకు టాప్ అప్‌లు ఇవ్వడం, ప్రీపెయిడ్ సాధనాలు, వ్యాలెట్లు, కార్డులు జారీ చేయడం తదితర పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ (పీపీబీఎల్) నిర్వహించే కార్యకలాపాలను ఈ నెల 29 తర్వాత చేపట్టరాదని ఆర్బీఐ ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ ఆదేశాల ప్రకారం ఆ బ్యాంక్ ఖాతాదారులు ప్రస్తుత డిపాజిట్లను తీసుకోవడం, వారి వ్యాలెట్లలో నిల్వ ఉన్న సొమ్ముద్వారా చెల్లింపులు జరపడం ఫిబ్రవరి 29 వరకే చేయగలుగుతారు. అలాగే పీటీఎం వ్యాలెట్‌లోకి టాప్‌అప్ నిలిచిపోతుంది. దాని ద్వారా ఎటువంటి లావాదేవీలు జరగవు.నాన్-కేవైసీ ఖాతాలు లక్షల్లో..పీపీబీఎల్‌లో కేవైసీని పాటించని ఖాతాలు లక్షల్లో ఉన్నాయని, వేలాది కేసుల్లో పలు ఖాతాల్ని ఓపెన్ చేయడానికి ఒకే పాన్ నంబర్‌ను ఉపయోగించారని ఆర్బీఐ వర్గాలు పేర్కొన్నాయి. ప్రీ-పెయిడ్ సాధనాల ద్వారా రెగ్యులేటరీ పరిమితులకు మించి కోట్లాది రూపాయిల లావాదేవీలు జరిగిన ఉదంతాలు ఉండటంతో మనీలాండరింగ్ జరిగిందన్న ఆందోళనలు ఏర్పడినట్టు ఆ వర్గాలు వివరించాయి. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌కు 35 కోట్ల ఈ-వ్యాలెట్లు ఉండగా, అందులో 31 కోట్లు అరుదుగా లావాదేవీలు జరిగే డోర్‌మాంట్





వ్యాలె ట్లని, కేవలం 4 కోట్ల వ్యాలెట్లు మాత్రమే బ్యాలెన్స్ లేకుండా లేదా అతితక్కువ బ్యాలెన్స్‌తో నడుస్తున్నాయని విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. అసాధారణంగా అధిక సంఖ్యలో డోర్‌మాంట్ ఖాతాలు ఉన్నాయంటే, వాటిని మనీలాండరింగ్ కోసం ఉపయోగించుకుంటున్నారన్న అనుమానాలు తలెత్తుతాయని అన్నారు. కేవైసీ పాటింపులలో అవతతవకలు జరిగినట్టు తెలుస్తున్నదని, ఇందుకు సంబంధించిన తీవ్ర ఉల్లంఘనల్ని 2021లో ఆర్బీఐ కనుగొని, ఈ లోటుపాట్లను సరిచేయాలని బ్యాంక్‌ను ఆదేశించినట్టు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అయినప్పటికీ అవి కొనసాగాయని, ఈ అంశమై బ్యాంక్ సమర్పించిన వివరాలు అసంపూర్తిగా ఉన్నాయని, పలు సందర్భాల్లో తప్పులు తడకలుగా తేలాయని పేర్కొన్నాయి. దీంతో 2022 మార్చి నుంచి కొత్త ఖాతాదారులను తీసుకోకుండా పీపీబీఎల్‌పై ఆర్బీఐ నియంత్రణలు విధించడంతో పాటు సిస్టమ్‌ను సమగ్రంగా అడిట్ చేసేందుకు ఒక ఆడిటింగ్ సంస్థను సైతం నియమించింది. డిజిటల్ మోసాలకు ఉపయోగిస్తున్న అటువంటి పలు ఖాతాల్ని సీబీఐ, ఈడీ వంటి ఏజెన్సీలు స్తంభింపచేసాయి. ఈ క్రమంలో 2022 సెప్టెంబర్‌లో పీపీబీఎల్, దాని మాతృసంస్థ 97 కమ్యూనికేషన్స్, ఇతర పేమెంట్ అగ్రిగేటర్ల ఆవరణల్లో ఈడీ దాడుల్ని నిర్వహించింది.కస్టమర్లకు స్వాగతం: ఎస్బీఐపేటీఎం కస్టమర్లకు స్వాగతం పలుకుతున్నట్లు ఎస్బీఐ చైర్మన్ దినేశ్ ఖారా వ్యాఖ్యానించారు. పేటీఎం పేమెంట్ బ్యాంక్ లైసెన్స్‌లను రిజర్వు బ్యాంక్ రద్దు చేసే అవకాశాలుండటంతో సంస్థకు సంబంధించిన ఖాతాదారులకు సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. జనవరి 31న పేటీఎం పేమెంట్ బ్యాంక్‌పై రిజర్వు బ్యాంక్ కొరడా ఝులిపించింది. కస్టమర్ల నుంచి ఎలాంటి డిపాజిట్లు సేకరించకూడదని, అలాగే వాలెట్లు, ఫాస్టాగ్, ఇతర సర్వీసులను ఈ నెల 29 నుంచి నిలిపివేయాలని ఆదేశించింది.ఈడీ దర్యాప్తు..లైసెన్సు రద్దు?నిధులు మళ్లించినట్టు తాజా ఆరోపణలేవైనా వస్తే పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై ఈడీ దర్యాప్తు చేస్తుందని కేంద్ర రెవెన్యూ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా చెప్పా రు. మరోవైపు ఈ బ్యాంక్ లైసెన్సును రద్దుచేయాలన్న అంశాన్ని ఆర్బీఐ పరిశీలిస్తున్నదని బ్లూంబర్గ్ వార్తా సంస్థ శనివారం తెలిపింది. రిజర్వ్‌బ్యాంక్ ముందుగా డిపాజిటర్లను పరిరక్షించాలని కోరుకుంటున్నదని, ఫిబ్రవరి 29 గడువు ముగిసిన తర్వాత తీవ్ర చర్య తీసుకుంటుందని సంబంధిత వర్గాల్ని ఉటంకిస్తూ బ్లూంబర్గ్ తెలిపింది.

# అసెంబ్లీలో పూలే విగ్రహ ఏర్పాటు కోసం 12న మహాధర్నా


**హైదరాబాద్ :** అసెంబీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలంటూ ఈ నెల 12వ తేదీన భారత జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్తంగా హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహించనుంది. హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద జరగనున్న ధర్నాలో పాల్గొనాల్సిందిగా ఆయా రాజకీయ పార్టీలకు, బీసీ సంఘాలకు, మేధావులు, ప్రొఫెసర్లకు భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వంకుంట్ల కవిత పిలుపునిచ్చారు.మరోవైపు, అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహ ఏర్పాటుపై ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి గానూ ఉమ్మడి జిల్లాల వారీగా రౌండ్ టేబుల్ సమావేశాలు జరగనున్నాయి. ఈ నెల 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు భారత జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్తంగా ఈ సమావేశాలు నిర్వహిస్తుంది.

జిల్లాల్లో జరిగే అన్ని రౌండ్ టేబుల్ సమావేశాలకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాజరవుతారు.6న తేదీన ఉదయం వరంగల్‌లో, మధ్యాహ్నం కరీంనగర్ లో, 7వ తేదీన ఉదయం వికారాబాద్‌లో, మధ్యాహ్నం మహబూబ్‌నగర్‌లో, 8వ తేదీన ఉదయం ఆదిలాబాద్‌లో, మధ్యాహ్నం నిజామాబాద్‌లో, 9వ తేదీన ఉదయం ఖమ్మంలో, మధ్యాహ్నం నల్గొండలో, 10వ తేదీన సంగారెడ్డిలో రౌండ్ టేబుల్ సమావేశాలు జరుగుతాయి. అన్నింటికి ఎమ్మెల్సీ కవిత హాజరవుతారు. జిల్లాకు చెందిన రాజకీయ నాయకులు, బీసీ సంఘాల నేతలు, ఇతర ప్రముఖులను రౌండ్ టేబుల్ సమావేశాలకు యునైటెడ్ పూలే ఫ్రంట్, భారత జాగృతి ప్రతినిధులు ఆహ్వానిస్తున్నారు.



# కుక్క పిల్లను ఎత్తైన భవనం నుంచి పడేసిన బాలుడు.. తర్వాత ఏం జరిగిందంటే?

**లక్నో:** ఒక బాలుడు కుక్క పిల్లను ఎత్తైన భవనం నుంచి కింద ఉన్న రోడ్డుపై పడేశాడు. ఆ సమయంలో అక్కడున్న కొందరు దీనిని చూసినప్పటికీ ఎవరూ అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో నిరసనలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఆ బాలుడిపై కేసు నమోదైంది. ఉత్తరప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడాలో ఈ సంఘటన జరిగింది. అవెన్యూ గౌర్ సిటీ -2, టవర్ ఆర్-14లో నివసించే తొమ్మిదేళ్ల బాలుడు ఇటీవల జంతు హింసకు పాల్పడ్డాడు. చెట్ల పొదల వద్ద ఉన్న చిన్న కుక్క పిల్లను చేతుల్లోకి తీసుకున్నాడు. ఎత్తైన బిల్డింగ్ పైనుంచి కింద వాహనాలు వెళ్తున్న రోడ్డు వైపు విసిరేశాడు. చాలా ఎత్తు నుంచి రోడ్డుపై పడిన ఆ కుక్క పిల్ల చనిపోయింది.కాగా, ఈ సంఘటనకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో జంతు హింస పట్ల నిరసనలు వెల్లువెత్తాయి. పీపుల్ ఫర్ యానిమల్స్ (పీఎఫ్ఏ) వాలంటీర్ ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫన్ కోసం చిన్న పిల్లలతో ఇలాంటి వీడియో రీల్స్ తీయిస్తున్నారని ఆరోపించాడు. ఇది చూసి మిగతా పిల్లలు కూడా ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశాడు. ఇటీవల ఈ ప్రాంతంలో కొన్ని కుక్క పిల్లలు మరణించాయని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ నేపథ్యంలో కుక్క పిల్లను రోడ్డు మీదకు విసిరి చంపిన తొమ్మిదేళ్ల బాలుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు.



# 'గేమ్ ఆన్' సినిమాపై మల్లారెడ్డి ప్రశంసలు

టాలీవుడ్ యువ హీరో గీతానంద్, నేహా సోలంకి ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'గేమ్ ఆన్' ఈ సినిమాకు దయానంద్ దర్శకత్వం వహించగా కస్తూరి క్రియేషన్స్ అండ్ గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై రవి కస్తూరి ఈ సినిమాను నిర్మించారు. ఈ సినిమా నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్‌లు విడుదల చేయగా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ చిత్రం ఫిబ్రవరి 02న విడుదలై పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. ఇక ఈ సినిమా చూసిన ప్రేక్షకులతో పాటు విమర్శకులు కూడా మూవీ బాగుందని మంచి సైకలాజికల్ థ్రిల్లర్ అని ప్రశంసలు కురిపిస్తున్నారు.ఇదిలావుంటే.. తాజాగా ఈ సినిమా యూనిట్ భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకుంది. అయితే ఈ సినిమా విజయం సాధించడం పట్ల చిత్రబృందాన్ని మల్లారెడ్డి అభినందించడంతో పాటు సినిమాపై ప్రశంసలు కురిపించాడు. "ఈ సినిమా చాలా బాగుంది. ఇందులో హీరోగా నటించిన గీతానంద్ చాలా బాగా నటించాడు. దర్శకుడు దయానంద్, నిర్మాత రవి కస్తూరి కలిసి మంచి సోషల్ మెసేజ్ ఇచ్చే సినిమా తీశారు. నేను కూడా సినిమా చూశాను చాలా బాగుంది.

ఇలాంటి యువ నటులతో పాటు, యువ దర్శకులను మనం ఎంకరేజ్ చేస్తే ముందు ముందు మరిన్ని మంచి సినిమాలు తీస్తారు. అందరూ ఈ సినిమా తప్పక చూడాలి" అంటూ మల్లారెడ్డి తెలిపాడు.ఇక ఈ సినిమా కథ విషయానికి వస్తే.. చనిపోదామనుకున్న వ్యక్తి అనుకోకుండా ఓ గేమ్ ఆడాల్సి వస్తే అతని జీవితం ఎలాంటి మలుపులు తిరిగిందన్నదే ఈ చిత్ర కథాంశం. తొమ్మిది




టాస్క్‌లు దాటుకుంటూ వెళ్లిన అతను చివరకు ఎలాంటి ఫలితం పొందాడన్నది ఈ మూవీ.

# పొగాకు ఇవ్వనందుకు గొడ్డలితో దాడి చేసిన వ్యక్తి.. బాలుడు మృతి




**భోపాల్:** పొగాకు ఇవ్వనందుకు ఆగ్రహించిన ఒక వ్యక్తి వదిన, ఆమె కుమారుడిపై గొడ్డలితో దాడి చేశాడు. ఈ సంఘటనలో ఐదేళ్ల బాలుడు మరణించాడు. ఆ మహిళ తీవ్రంగా గాయపడింది. మధ్యప్రదేశ్‌లోని షాహదోల్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బియోహరి పోలీస్ స్టేషన్ పరిధిలోని బర్కాచ్ గ్రామానికి చెందిన 30 ఏళ్ల రామ్లా కోల్ శనివారం రాత్రి పెద్ద అన్న భార్య అయిన 35 ఏళ్ల వదిన సుఖి బాయిని పొగాకు అడిగాడు. పొగాకు ఇంట్లో లేదని ఆమె చెప్పింది. ఆగ్రహించిన అతడు రాత్రి 11 గంటల సమయంలో ఇంట్లోకి వెళ్లాడు. నిద్రిస్తున్న వదిన, కుమారుడి వరుసైన ఐదేళ్ల బాలుడిపై గొడ్డలితో దాడి చేశాడు. అనంతరం అక్కడి నుంచి పారిపోయాడు.

కాగా, గొడ్డలి దాడిలో ఐదేళ్ల బాలుడు మరణించాడు. ఆ మహిళ తీవ్రంగా గాయపడింది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకున్నారు. బాలుడి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన సుఖి బాయికి చికిత్స అందిస్తున్నారు. నిందితుడైన రామ్లా కోల్‌ను అరెస్ట్ చేశారు. పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విపక్ష కూటమిలో ఆరని చిచ్చు : రాహుల్ యాత్రకు ఆహ్వానం

## అందలేదన్న అఖిలేష్ యాదవ్



లోక్‌సభ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు సహా ఇతర అంశాల్లో విభేదాలతో విపక్ష ఇండియా కూటమిలో చిచ్చు రేగిన నేపథ్యంలో ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్రకు సంబంధించి తనకు ఇప్పటి వరకూ ఆహ్వానం అందలేదని పేర్కొన్నారు. ఆహ్వానం కోసం తామెందుకు వేచిచూడాలని ఆయన ప్రశ్నించారు.రాహుల్ యాత్ర ప్రస్తుతం జార?ండ్‌లో సాగుతుండగా యూపీ సహా పలు రాష్ట్రాల మీదుగా వెళుతూ ముంబైలో ముగియనుంది. రాహుల్ జోడో న్యాయ్ యాత్ర యూపీలో ప్రవేశిస్తే మీరు హాజరవుతారా అని ప్రశ్నించగా అఖిలేష్ బదులిస్తూ ఎన్నో భారీ కార్యక్రమాలు జరుగుతున్నా తమకు ఆహ్వానాలు అందడం లేదని అన్నారు. ఆహ్వానం కోసం తాము ఎందుకు అడగాలని ఆయన ప్రశ్నించారు.కాగా భారత్ జోడో న్యాయ్ యాత్ర ఆదివారం ధన్‌బాద్ గుండా జార?ండ్‌లోకి ప్రవేశించింది. ఈ యాత్ర ఫిబ్రవరి 14న యూపీలో ఎంటరవనుంది. 67 రోజుల అనంతరం రాహుల్ యాత్ర మార్చి 20న ముంబైలో ముగుస్తుంది.

# భూమి తిరగడం ఆగిపోతే జరిగేది ఇదే.. పరిశోధకుల హెచ్చరిక!



**హైదరాబాద్ :** హాలీవుడ్ సినిమా 'కోర్' చూశారా? తనచుట్టూ తాను తిరుగుతున్న భూమి ఒక్కసారిగా ఆగిపోవడంతో ప్రపం చమంతా అల్లకల్లోలంగా మారుతుంది. అది సినిమా. అయితే, నిజంగా భూమి తిరగడం ఆగిపోతే, ఏమౌతుందన్న దానిపై పరిశోధకులు తాజాగా అధ్యయనం చేశారు. భూమి తన అక్షం చుట్టూ (భూభ్రమణం) సెకన్‌కు 400 మీటర్ల వేగంతో తిరుగుతుందట.ఒకవేళ, ఉన్నట్టుండి ఈ తిరగడం ఆగిపోతే, పెను విధ్వంసమే దాపురిస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. భూభ్రమణం మీదనే గురుత్వాకర్షణ శక్తి, అయస్కాంత శక్తి తదితరాలు ఆధారపడతాయని పరిశోధకులు పేర్కొన్నారు. భూమి తిరగడం ఆగిపోతే గురుత్వాకర్షణ శక్తి మాయమైపోయి సముద్రాలు పొంగొచ్చుని, భూకంపాలు రావొచ్చని, సునామీలు విరుచుకుపడవచ్చని వాళ్లు పేర్కొంటున్నారు. మనుషులు గాలిలో తేలియాడవచ్చని చెబుతున్నారు. అయస్కాంతశక్తి లేకపోవడంతో పక్షులు సరైన దిశామార్గంలో ఎగరలేవని చెబుతున్నారు.

# మద్యం మత్తులో స్కూల్‌కు వచ్చిన టీచర్..

## విద్యార్థులు వీడియో తీయడంతో సస్పెండ్



**భోపాల్:** ప్రభుత్వ ఉపాధ్యాయుడు మద్యం సేవించిన మత్తులో స్కూల్‌కు వచ్చాడు. స్కూల్ మెట్ల వద్ద కూర్చొని మత్తులో జోగాడు. గమనించిన విద్యార్థులు వీడియో రికార్డ్ చేశారు. ఇది వైరల్ కావడంతో ఆ టీచర్‌ను సస్పెండ్ చేశారు. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూ ర్ లో ఈ సంఘటన జరిగింది. ఉపాధ్యాయుడు రాజేంద్ర నేతమ్ మద్యం సేవించాడు. ఆ మత్తులో స్కూల్‌కు వచ్చాడు. స్కూల్ ఆవరణలోని మెట్ల వద్ద కూర్చొని మత్తులో జోగాడు. కనీసం నిలబడలేదని స్థితిలో ఆ టీచర్ ఉన్నాడు.కాగా, మద్యం మత్తులో ఉన్న ఉపాధ్యాయుడు రాజేంద్రను కొందరు విద్యార్థులు వీడియో తీశారు. ఇది సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఉన్నతాధికారులు స్పందించారు. ఆ టీచర్ గత ంలో కూడా పలుమార్లు తాగి స్కూల్‌కు వచ్చినట్లు దర్యాప్తులో తెలుసుకున్నారు. ఆ టీ చర్ తీరు వల్ల కొందరు విద్యార్థులు బడి మానేసినట్లు స్థానికులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉపాధ్యాయుడు రాజేంద్రను సస్పెండ్ చేశారు.

# బీజేపీ ముందు ఎన్నటికీ తలవంచను : కేజ్రీవాల్



ఢిల్లీ సీఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆదివారం సంచలన వ్యాఖ్యలు చేశారు. కాషాయ పార్టీలో చేరాలని తనపై ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. తమ పార్టీకి వ్యతిరేకంగా బీజేపీ ఎంతటి కుట్రకైనా తెగబడుతుందని, తనపై ఎంత ఒత్తిడి చేసినా తాను తలవంచబోనని స్పష్టం చేశారు. తాను బీజేపీలో చేరితే కేసుల నుంచి బయట పడేస్తారని, అయితే తాను కాషాయ పార్టీ పంచన చేరే ప్రసక్తే లేదని వారికి తేల్చిచెప్పానని అన్నారు.ఢిల్లీలోని రోహిణిలో ఓ పాఠశాలకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఢిల్లీ ప్రభుత్వం ఏటా 40 శాతం బడ్జెట్ విద్యా వైద్యానికి వెచ్చిస్తుంటే బీజేపీ సారధ్యంలోని కేంద్ర ప్రభుత్వం కేవలం బడ్జెట్‌లో 4 శాతమే ఈ కీలక రంగాలపై ఖర్చు చేస్తోందని దుయ్యబట్టారు. ఆప్ సహచరులు మనీష్ సిసోడియా, సత్యేంద్ర జైన్‌లను కాషాయ పాలకులు జైలు పాలు చేశారని అన్నారు.ఇప్పుడు కేంద్ర ఏజెన్సీలన్నీ తమ వెంట పడ్డాయని, మంచి ఆస్పత్రులు, మొహల్లా క్లినిక్‌లు ఏర్పాటు చేయడమే సత్యేందర్ జైన్ చేసిన తప్పిదమా అని కేజ్రీవాల్ ప్రశ్నించారు.

## చరిత్రాత్మక సిరీస్‌లో చరిత్ర సృష్టించిన భారత్..

### పాక్‌ను చిత్తుచేసిన టీమిండియా



ఆరు దశాబ్దాల తర్వాత పాకిస్తాన్ పర్యటనకు వెళ్లిన భారత డేవిస్ కప్ జట్టు చరిత్ర సృష్టించింది. 3-0 తేడాతో పాకిస్తాన్‌ను చిత్తు చేసి వరల్డ్ గ్రూప్-1 టైలో చోటు దక్కించుకుంది. శనివారం జరిగిన సింగిల్స్ పోరులో రామ్ కుమార్ రామనాథన్, శ్రీరామ్ బాలాజీలు విజయం దక్కించుకోగా తాజాగా డబుల్స్‌లో యూకీ బాంబ్రీ సాకేత్ మైనేని.. 6-2, 7-6 (5) తేడాతో పాక్ జోడీ ముజామిల్ ముర్తజా అకీల్ ఖాన్‌ల జోడీని ఓడించింది. ఈ సిరీస్‌లో భారత్ ఐదు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. రెండు సింగిల్స్ మ్యాచ్‌లు, ఒక డబుల్స్‌తో పాటు రెండు రివర్స్ సింగిల్స్ మ్యాచ్‌లు ఆడాలి. శనివారం జరిగిన సింగిల్స్ మ్యాచ్‌లలో రామ్‌కుమార్ రామనాథన్ 6-7, 7-6, 6-0తో ఖురేషి ఇసాముల్‌హక్ పై నెగ్గగా మరో పోరులో శ్రీరామ్ బాలాజీ 7-5, 6-3తో అఖిల్‌ఖాన్‌పై గెలిచాడు. ఫిబ్రవరి 3న భారత్ రెండు సింగిల్స్ మ్యాచ్‌లలో నెగ్గింది. ఆదివారం డబుల్స్ పోరులోనూ టీమిండియాదే విజయం. దీంతో ఇప్పటికే 3-0 ఆధిక్యంలో ఉన్న భారత్.. డేవిస్ కప్ వరల్డ్ గ్రూప్ -1 ప్లేఆఫ్ లో చోటు దక్కించుకుంది.

## కేన్, రచిన్ సెంచరీలు బాదెన్..

## తొలి రోజు కివీస్‌దే



రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భాగంగా స్వదేశంలో సౌతాఫ్రికాతో మొదలైన తొలి టెస్టులో న్యూజిలాండ్ తొలి రోజు ఆధిక్యాన్ని ప్రదర్శించింది. కివీస్ టెస్టు జట్టు మాజీ సారథి కేన్ విలియమ్సన్ (259 బంతుల్లో 112, 15 ఫోర్లు), రచిన్ రవీంద్ర (211 బంతుల్లో 118, 13 ఫోర్లు, 1 సిక్స్) శతకాలతో మెరవడంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్.. 86 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 258 పరుగులు చేసింది. మౌన్‌గనుయి వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో అంతగా అనుభవం లేని సౌతాఫ్రికా (కెప్టెన్‌తో సహా ఏడుగురు కొత్తవాళ్లే) జట్టు సారథి నీల్ బ్రాండ్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. కివీస్ ఓపెనర్లు టామ్ లాథమ్ (20), డెవాన్ కాన్వే (1)లు విఫలమయ్యారు. 39 పరుగులకే ఆ జట్టు ఓపెనర్లను కోల్పోయింది. అయితే మూడు, నాలుగు స్థానాలలో వచ్చిన కేన్ మామ, వన్డే వరల్డ్‌కప్‌లో సూపర్‌డూపర్ హిట్ అయి టెస్టు జట్టులో చోటు దక్కించుకున్న రచిన్‌లు సఫారీలకు మరో వికెట్ దక్కనివ్వలేదు. ఈ ఇద్దరూ కలిసి మూడో వికెట్‌కు అజేయంగా 219 పరుగులు జోడించారు. అనుభవరాహిత్యంతో ఉన్న సఫారీ బౌలర్లు ఈ జోడీని విడదీయడానికి నానా తంటాలు పడ్డా వికెట్ దక్కలేదు. విలి యమ్సన్‌కు టెస్టులలో ఇది 30వ శతకం కాగా రవీంద్రకు తొలి శతకం. డారిల్ మిచెల్, టా మ్ బ్లండెల్, గ్లెన్ ఫిలిప్స్‌తో పాటు మిచెల్ శాంట్నర్ వంటి బ్యాటర్లు ఉన్న కివీస్ భారీ స్కోరుపై కన్నేసింది.

## అక్షర్ ఔట్.. ఆ ఇద్దరి మీదే ఆశలన్నీ..

### టీ విరామానికి భారత్ ఆధిక్యం ఇదే..



ఇంగ్లండ్‌తో విశాఖపట్నం వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో భారత్ భారీ ఆధిక్యం దిశగా సాగుతోంది. ఆట మూడో రోజు సూపర్ సెంచరీతో రాణించిన శుభ్‌మన్ గిల్ (104) తో పాటు అక్షర్ పటేల్ (45)లు మెరవడంతో రెండో ఇన్నింగ్స్‌లో టీ విరామ సమయానికి భారత్ ఆధిక్యం 370 పరుగులకు చేరింది. ప్రస్తుతం క్రీజులో వికెట్ కీపర్ బ్యాటర్ కోన శ్రీకర్ భరత్ (6 నాటౌట్), స్పిన్ ఆల్ రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ (1 నాటౌట్) లు క్రీజులో ఉన్నారు. టీ విరామానికి వెళ్లే సమయానికి భారత్.. 64 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 227 పరుగులు చేసింది. లంచ్ తర్వాత రెండో సెషన్‌లో గిల్ మూడంకెల స్కోరుదిశగా సాగాడు. 132 బంతులలో సెంచరీ పూర్తి చేసిన గిల్.. తన బ్యాటింగ్‌పై వస్తున్న విమర్శలకు చెక్‌పెట్టాడు. అక్షర్ పటేల్‌తో కలిసి ఐదో వికెట్‌కు 89 పరుగులు జోడించాడు. ఈ జోడీ భారత ఆధిక్యాన్ని 300 పరుగులను దాటించింది. అయితే సెంచరీ తర్వాత గిల్‌ను బషీర్ ఔట్ చేయగా అక్షర్ ను టామ్ హర్ట్లీ వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. అశ్విన్ భరత్‌లు మూడో సెషన్‌లో ఎంత ఎక్కువసేపు క్రీజులో ఉంటే భారత్‌కు అంత మంచిది. అలా అయితేనే ఇంగ్లండ్ ముందు 400 ప్లస్ ఆధిక్యాన్ని నిలిపే అవకాశం ఉంటుంది. తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతంగా పోరాడిన అశ్విన్ భరత్‌ల ద్వయం మూడో సెషన్‌లో ఏం చేస్తుందో చూడాలి మరి.

## టెస్టుల్లో మూడో శతకం బాదిన గిల్..

## భారత్‌కు భారీ ఆధిక్యం



వైజాగ్ టెస్టులో శుభ్‌మన్ గిల్(101 నాటౌట్ : 136 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్సర్లు) సెంచరీ కొట్టాడు. షోయబ్ బషీర్ బౌలింగ్‌లో సింగిల్ తీసి శతకం పూర్తి చేసుకున్నాడు. ఈ ఏడాది భారీ స్కోర్ బాకీ పడిన గిల్.. 132 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్సర్లతో మూడంకెల స్కోర్ సాధించాడు. ఇంగ్లండ్ బౌలర్ల సహనాన్ని పరీక్షి స్తూ.. టెస్టుల్లో మూడో సెంచరీ ఖాతాలో వేసుకున్నాడు. గత 13 ఇన్నింగ్స్‌లో నిరాశ పరిచిన గిల్.. జట్టుకు అవసరమైన సమయంలో సెంచరీతో విమర్శకుల నోళ్లు మూయించాడు. మరో ఎండ్‌లో అక్షర్ పటేల్(33 నాటౌట్) చక్కని సహకారం అందిస్తున్నాడు. లంచ్ టైమ్‌కు 4 వికెట్ల నష్టానికి 130 పరుగులు చేసిన రోహిత్ సేన ప్రస్తుతం 4 వికెట్ల నష్టానికి 201 రన్స్ కొట్టింది. ఉప్పల్ టెస్టులో విఫలైమన గిల్.. వైజాగ్ మ్యాచ్‌లో మునపటి గిల్‌ను తలపించాడు.

35 పరుగులకే 2 వికెట్లు పడిన దశలో.. ఇన్నింగ్స్ నిర్మించే బాధ్యత తీసుకున్న గిల్ ఏ ఒక్క చెత్త షాట్ ఆడలేదు. రెండుసార్లు ఎల్బీ అప్పీల్ తప్పించుకున్న అతడు మూడో వికెట్‌కు శ్రేయస్ అయ్యర్(29)తో 81 పరుగులు జోడించాడు. అయితే.. ఆ తర్వాతి ఓవర్లోనే టామ్ హర్లే బౌలింగ్‌లో అయ్యర్ భారీ షాట్ ఆడగా.. బెన్ స్టోక్స్ పరుగెత్తుతూ వెళ్లి డైవింగ్ క్యాచ్ ప ట్టాడు. దాంతో, ఇండియా 111 రన్స్ వద్ద మూడో వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత వచ్చిన రజత్ పాటిదార్ (9) కుదురుకున్నట్టే కనిపించినా.. రెహాన్ అహ్మద్ బౌలింగ్‌లో కీపర్ చేతికి చిక్కాడు. అనంతరం అక్షర్ పటేల్, గిల్ ఐదో వికెట్‌కు 81 పరుగులు జోడించారు.

# 9 వికెట్లా..? 332 పరుగులా..?

# వైజాగ్‌లో విజేతలెవరో..?

భారత్ ఇంగ్లండ్ మధ్య విశాఖపట్నం వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో రోహిత్ సేన.. ఇంగ్లీష్ టీమ్ ఎదుట భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియా 255 పరుగులకు ఆలౌట్ అవడంతో ఇంగ్లండ్ ముందు 399 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. అయితే ఛేదనను ఇంగ్లండ్ ఎప్పటిలాగే దూకుడుగా మొదలుపెట్టింది. రెండో రోజు 14 ఓవర్లు మాత్రమే ఆడిన ఇంగ్లండ్.. 4.79 రన్ రేట్‌తో 67 పరుగులు చేసింది. రెండు రోజుల ఆట మిగిలిఉన్న ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ విజయానికి 332 పరుగులు అవసరం కాగా భారత్‌కు 9 వికెట్లు కావాలి. ఇంగ్లండ్ బజ్‌బాల్ ఆట ఆడుతుంటంతో ఈ మ్యాచ్‌లో నాలుగో రోజు కచ్చితంగా ఫలితం తేలే అవకాశం ఉన్న నేపథ్యంలో గెలుపు ఎవరిని వరిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. సెకండ్ ఇన్నింగ్స్‌లో భారత బ్యాటర్లు మరోసారి తడబడ్డారు. తొలి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ బాదిన యశస్వీ జైస్వాల్.. రెండో ఇన్నింగ్స్‌లో 17 పరుగులే చేశాడు. కెప్టెన్ రోహిత్ శర్మ (13) మరోసారి విఫలమయ్యాడు. శ్రేయస్ అయ్యర్ (29) అదే బాటపట్టాడు. శుభ్‌మన్ గిల్ (104) సెంచరీతో ఆదుకున్నాడు. అతడికి తోడుగా అక్షర్ పటేల్ (45) అండగా నిలవడంతో భారత్ ఆమాత్రం స్కోరైనా చేయగలిగింది. ఆఖర్లో అశ్విన్ (29) రాణించడంతో భారత్ ఇంగ్లండ్ ఎదుట భారీ లక్ష్యాన్ని నిర్దేశించగలిగింది. ఇంగ్లీష్ బౌలర్లలో హర్ట్లీ నాలుగు వికెట్లు తీయగా రిహాన్ మూడు వికెట్లు పడగొట్టాడు. అండర్సన్‌కు రెండు వికెట్లు దక్కాయి.

రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన ఇంగ్లండ్ ఆది నుంచే దూకుడుగా ఆడుతోంది. ముకేశ్ కుమార్ వేసిన రెండో ఓవర్లోనే బెన్ డకెట్ (28) రెండు బౌండరీలు బాదాడు. అతడే వేసిన నాలుగో ఓవర్లోనూ క్రాలే అదే సీన్ రిపీట్‌చేశాడు. కుల్‌దీప్ యాదవ్ వేసిన ఆరో ఓవర్లో క్రాలే భారీ సిక్సర్ కొట్టాడు. అశ్విన్ వేసిన పదో ఓవర్లో డకెట్ బౌండరీ కొట్టడంతో ఇంగ్లండ్ 50 పరుగులు



పూర్తిచేసింది. బౌండరీ కొట్టిన మరుసటి బంతికే డకెట్ ఇచ్చిన క్యాచ్‌ను భరత్ అద్భుతంగా అందుకోవడంతో ఇంగ్లండ్ తొలి వికెట్‌ను కోల్పోయింది. మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ ఒక వికెట్ నష్టానికి 67 పరుగులు చేసింది. క్రాలే (29 నాటౌట్), నైట్ వాచ్‌మెన్ రిహాన్ అహ్మద్ (9 నాటౌట్)లు క్రీజులో ఉన్నారు. ఈ మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌ను 1-1తో సమం చేయాలంటే నాలుగో రోజు భారత బౌలర్లు చెమటోడ్చాల్సిందే..

# సొంతగడ్డపై రికార్డు సెంచరీ..

## బ్రాడ్‌మన్, కోహ్లీని దాటేసిన విలియమ్సన్

స్వదేశంలో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో కేన్ విలియమ్సన్ శతకంతో గర్జించాడు. మరోసారి క్లాస్ ఇన్నింగ్స్‌తో అలరించిన కేన్ మామ 30వ సెంచరీతో రికార్డులు బద్ధలు కొట్టాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో అత్యధిక సార్లు మూడంకెల స్కోర్ సాధించిన మూడో ఆటగాడిగా నిలిచాడు. ఈ సెంచరీతో అతడు క్రికెట్ దిగ్గజం డాన్ బ్రాడ్‌మన్ ( పాటు ఫ్యాబ్ 4లో ఉన్న విరాట్ కోహ్లీ రికార్డును బ్రేక్ చేశాడు. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జో రూట్ రికార్డును సమం చేశాడు. మరో రెండు సెంచరీలు కొడితే ఈ కివీస్ మాజీ సారథి స్టీవ్ స్మిత్ సరసన నిలుస్తాడు. ప్రపంచంలోని అత్యుత్తమ బ్యాటర్లుగా గుర్తింపు పొందిన స్మిత్, విలియమ్సన్, కోహ్లీ, రూట్‌లు.. 2014లో టెస్టు అరంగేట్రం చేశారు. అప్పటి నుంచి తమ చిరస్మరణీయ ఇన్నింగ్స్‌లతో ఫ్యాన్స్‌ను అలరిస్తూ వస్తున్నారు. దాంతో, న్యూజిలాండ్ మాజీ ఆటగాడు మార్టిన్ క్రోవే ఈ నలుగురిని ఫ్యాబ్4 అని తొలి సారి పిలిచాడు. ఆ పేరుకు న్యాయం చేస్తూ

ఈ నలుగురు టెస్టు క్రికెట్‌లో పరుగుల వరద పారిస్తున్నారు. బే ఓవల్‌లో జరుగుతున్న మొదటి టెస్టులో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా బౌలింగ్ తీసుకుంది. టామ్ లాథమ్(20), డెవాన్ కాన్వే(1)లు స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగినా.. రచిన్ రవీంద్ర(118 నాటౌట్ : 211 బంతుల్లో 13 ఫోర్లు, ఒక సిక్సర్), విలియమ్సన్(112 నాటౌట్ : 259 బంతుల్లో 15 ఫోర్లు) మాత్రం క్లాస్ ఇన్నింగ్స్‌తో చెలరేగారు. కుర్రాళ్లతో కూడిన సఫారీ బౌలింగ్ దళంపై విరుచుకుపడుతూ శతకాల మోత మోగించారు. వీళ్లిద్దరూ మూడో వికెట్‌కు రికార్డు స్థా యిలో 219 రన్స్ జోడించారు. దాంతో,



కివీస్ తొలి రోజు ఆట ముగిసే సరికి 258 రన్స్ కొట్టింది.

# భారత్ ఆలౌట్.. ఇంగ్లండ్ ఎదుట భారీ లక్ష్యం

విశాఖపట్నం వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో భాగంగా టీమిండియా సెకండ్ ఇన్నింగ్స్‌లో 78.3 ఓవర్లలో 255 పరుగులకు ఆలౌట్ అయింది. తద్వారా భారత్‌కు 398 పరుగుల ఆధిక్యం దక్కింది. మూడో సెషన్‌లో భారత్ వెంట వెంటనే వికెట్లు కోల్పోయింది. కానీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ( 61 బంతుల్లో 29, 2 ఫోర్లు, 1 సిక్సర్) ఒంటరిపోరాటం చేసి భారత ఆధిక్యాన్ని 400 పరుగులకు అత్యంత చేరువగా తీసుకొచ్చాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఆధిక్యాన్ని కలుపుకుని భారత్.. ఇంగ్లండ్ ముందు 399 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. సొంతగడ్డపై టెస్టు ఆడుతున్న వికెట్ కీపర్ బ్యాటర్ కోన శ్రీకర్ భరత్ (6) మరోసారి విఫలమవగా కుల్‌దీప్ యాదవ్ డకౌట్ అయ్యాడు. బుమ్రా వికెట్లకు అడ్డంగా నిలబడ్డాడు.

26 బంతులాడిన బుమ్రా పరుగులేమీ చేయనప్పటికీ అశ్విన్‌తో కలిసి 9 వికెట్‌కు 26 పరుగులు జోడించారు. అశ్విన్ తర్వాత వచ్చిన ముగ్గురు లోయరార్డర్ బ్యాటర్లు (కుల్‌దీప్, బుమ్రా, ముకేశ్ కుమార్)లు సున్నా పరుగులే వద్దే ఉండటం భారత్‌ను దెబ్బతీసింది. కుల్‌దీప్, బుమ్రాలు హర్ట్లీకి చిక్కగా అశ్విన్, భరత్‌లను అహ్మద్ ఔట్ చేశాడు. ఇంగ్లండ్ బౌలర్లలో టామ్ హర్ట్లీ నాలుగు వికెట్లు తీయగా రిహాన్ అహ్మద్ మూడు వికెట్లు పడగొట్టాడు. ఇంకా రెండు రోజుల ఆట మిగిలిఉన్న ఈ మ్యాచ్‌లో ఇవాళ మరో 16 ఓవర్ల ఆట మిగిలిఉంది. మరి భారత బౌలర్లు ఈ లక్ష్యాన్ని కాపాడు కుంటారా..? లేక నిర్జీవమైన పిచ్‌పై ఇంగ్లండ్ బజ్‌బాల్‌కు దాసోహమవుతారా..? అనేది ఆసక్తిక౯రంగా మారింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత గడ్డపై ఇంత



భారీ స్కోరు ఛేదించడం అంత ఈజీ కాకపోయినా ఇంగ్లండ్ దూకుడైన ఆట ఆడుతున్న నేపథ్యంలో ఈ మ్యాచ్‌లో ఫలితం ఎలా ఉంటుందో చూడాలి మరి..!

# అప్పుడు టైమ్డ్ ఔట్.. ఇప్పుడు హిట్ వికెట్..

## మాథ్యూస్‌ను ఆడుకుంటున్న ఫ్యాన్స్

శ్రీలంక ఆల్‌రౌండర్ ఏంజెలో మాథ్యూస్ మరోసారి వార్తల్లో నిలిచాడు. వన్డే ప్రపంచ కప్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన లీగ్ మ్యాచ్‌లో టైమ్డ్ ఔట్ వెనుదిరిగిన మాథ్యూస్.. తాజాగా హిట్ వికెట్ అయ్యాడు. స్వదేశంలో అఫ్గనిస్థానత్‌తో జరుగుతున్న ఏకైక టెస్టులో ఈ స్టార్ ఆటగాడు సూపర్ సెంచరీ బాదాడు. అతడి జోరు చూస్తేంటే డబుల్ సెంచరీ కొడతాడనిపించింది. అయితే.. అనూహ్యంగా 141 పరుగుల వద్ద ఔటయ్యాడు. కైస్ అహ్మద్ బౌలింగ్‌లో ఫైన్ లెగ్‌లో బౌండరీ కొట్టాడు. కానీ, విచారంగా వికెట్లను చూస్తూ ఉండిపోయాడు. ఏం జరిగిందే రిప్లే చూపించేదాకా ఎవరికీ అర్థం కాలేదు. ఫోర్ బాదే క్రమంలో అతడి బ్యాట్ వికెట్లకు తాకింది. దాంతో, చేసేదేమీ లేక.. నిరాశగా పెవిలియన్ బాట పట్టాడు. నిరుడు వరల్డ్ కప్‌లో టైమ్డ్ ఔట్ అయ్యావు. ఇప్పుడు హిట్ వికెట్‌గా వెనుదిరిగావు. 'ఔట్ కావడానికి 101 దారులు ఉంటాయి.. నువ్వొక లెజెండ్'. 'అసలు మాథ్యూస్‌కు ఏమైంది?' అంటూ సోషల్ మీడియాలో ఫ్యాన్స్ రకరకాల కామెంట్లు పెడుతున్నారు. వరల్డ్ కప్‌లో టైమ్డ్ ఔట్ అయిన మాథ్యూస్‌ఏకైక టెస్టులో అఫ్గనిస్థాన్‌ను 198 రన్స్‌కే ఆలౌట్ చేసిన శ్రీలంక ఆ తర్వాత భారీ స్కోర్ చేసింది. మాథ్యూస్‌తో పాటు దినేశ్ చండీమాల్(111) శతకం బాదగా.. కరుణరత్నే(77) హాఫ్ సెంచరీతో రాణించాడు. దాంతో, డిసిల్వా సేన 439 రన్స్ కొట్టింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ చేపట్టిన అఫ్గన్ జట్టు దీటుగా బదులిస్తోంది. ఓపెనర్లు ఇబ్రహీం జద్రాన్(52 నాటౌట్), నూర్ అలీ జద్రాన్(42 నాటౌట్)



దంచికొడుతున్నారు. దాంతో, వికెట్ కోల్పోకుండా పరుగులు చేసింది.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, **RNI Title Code: TELTEL12270**, Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com